# తానా పత్రిక

Telugu Association of North America

❖ Volume - 27 ❖ Issue - 5 ❖ January 2020



## అమ్మ నాన్న గురువు
## శతక పద్యార్చన

# We congratulate

# TANA

**on it's**

**Successful completion of**

# 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

*Chowdary 'Charlie' Yalamanchili, President*

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

**A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732**
**26233 Taft RD, Novi, MI 48374**

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

**Volume-27 Issue-5**
**January 2020**

*Editor*
**Sai Brahmanandam Gorti**
Email: gorthib@gmail.com

*Associate Editors*
**Naveen Vasireddy** (India)
Email: kathanaveen@gmail.com

**Ravi Potluri** (USA)
ravicpotluri@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



*President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; president@tana.org

*Executive Vice President*
**Anjaiah Chowdary Lavu**
(770)235-2709; evp@tana.org

*Secretary*
**Ravi Potluri**
(267) 252-2496; secretary@tana.org

*Treasurer*
**Sateesh Vemuri**
(925) 989-4536; treasurer@tana.org

*Joint Secretary*
**Ashok Babu Kolla**
(270) 293-0003

*Joint Treasurer*
**Venkat Koganti**
(848) 203-2118

*Community Services Coordinator*
**Malli Vemana**
(646) 824-3349

*Cultural Services Coordinator*
**Sunil Pantra**
(248) 469-2349

*Women Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655

*International Coordinator*
**Lakshmi Devineni**
(732) 822-2493

*Sports Coordinator*
**Lokesh Naidu Konidala**
(469) 585-9064

*Councilor-at-large*
**Vinay Kumar Maddineni**
(917) 685-4383

*Chairman, Board of Directors*
**Harish Koya**
(203) 521-6945

*Chairman, Foundation*
**Niranjan Srungavarapu**
(248) 342-6872

*Immediate Past President*
**Satish Vemana**
(703) 731-8367

*Regional Coordinators*
**Suresh Kakarla**
Appalachian - (919) 370-0136
**Anil. C. Uppalapati**
Capital
**Sambaiah Dodda**
DFW
**Satish Chundru**
Mid-Atlantic - (717) 418-8324
**Vijay Krishna Chilmakur**
Midwest
**Koteswara Rao Kandukuri**
New England; (508) 287-5283
**Raja Kasukurthi**
New Jersey; (201) 270-8648
**Sumanth Ramsetti**
New York; (917) 399-0459
**Kiran Duggirala**
North; (732) 781-8102
**Saivinodh Thotakura**
North Central; (502) 418-2979
**Devendra R Lavu**
North West; (503) 780-7318
**Rajanikanth Kakarla**
Northern CA; (510) 509-8748
**Srinivasa R. Yalavarthi**
Ohio Valley; (732) 983-7841
**Naveen Kalagara**
Rocky Mountains; (480) 652-4455
**Sridhar Talluri**
South Central
**Kiran Gogineni**
South East; (347) 307-4457
**Murali Talluri**
South West; (512) 917-8686
**Suresh C. Kandepu**
Southern CA; (714) 623-9852




**ముఖచిత్రం**

అమ్మ నాన్న గురువు - శతక పద్యార్చన

**TANA Foundation Eye Camps** 35





**అమ్మ నాన్న గురువు శతక పద్యార్చన** 23

**2020 Shelter Cooking in Portland** 38



**కప్పట్రాళ్లలో సంక్రాంతి సంబరాలు** 32





**TANA Food Drive at Fremont, CA** 40

## ఇంకా...

Editorial ... 05
President Message ... 07
TANA Executive Committee ... 08
TANA Regional Coordinators ... 09
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 12
Wishes to TANA Members ... 13
కృష్ణాజిల్లా, కలవపాములలో ఉచిత కంటి వైద్యశిబిరం ... 36
గ్రామ్యమా? వాడుకభాషా? - విశ్వనాథ సత్యనారాయణ ... 42
కవిత: యువాళే యేరుకున్న ఆకులు కొన్ని - అఫ్సర్ `... 45
కథ: సముద్రం పిల్లోడు - ఎమ్ఎస్‌కె కృష్ణజ్యోతి ... 46
కొసరి పాటల కొసరాజు - చంద్రహాస్ ... 54
కథ: కొత్త మందు - డా॥ చిత్తర్వు మధు ... *60*
శప్తభూమి నవలారచయిత అంతరంగం ... *68*
తానా బహుమతి నవల కొండపొలం ఆవిష్కరణ ... 72



# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకు, సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

ఈ సృష్టిలో ప్రతి కళారూపానికి ఒక సామాన్య లక్షణం వుంది. ఆవగింజంత తెలిస్తే ఆకాశమంత తెలిసింది- అన్న అనుభూతి కలగజేస్తాయి. దీనికి సాహిత్యం కూడా మినహాయింపు కాదు.

ఒక కళలో ప్రవేశం వేరు; నైపుణ్యం వేరు. అది అందుకున్నప్పుడే కళాకారులవుతారు. గీతలు గీసిన ప్రతివారూ చిత్రకారులు కానట్టే, నాలుగు వాక్యాలు రాసిన ప్రతివారూ కవులూ కారు; రచయితలూ కాలేరు. సాహిత్యసృజనకి నిరంతర కృషి అవసరం. రాయడం కంటే చదవడమే ఎక్కువగా వుండాలి.

మా మాస్టారు చదవడం గురించి ఎప్పుడూ చెబుతూ వుండేవారు- ఆవు ఎంత గడ్డి మేస్తే దానికి పదిరెట్లు కమ్మటి పాలిస్తుందని.

ఈ చిన్న సూత్రం ఏ కళకైనా వర్తిస్తుంది.

నిరంతరమూ సాహిత్యసృజన చేసే కథకులూ, కవులూ, నవలాకారులూ ఎంతోమంది ఉన్నారు. వారు నిరంతర కృషితో ఒక్కో మెట్టూ ఎక్కుతూ సాహిత్య పయనం చేస్తారు. దానికి ఎంతో దీక్షా, నిబద్ధతా కావాలి.

అటువంటి వ్యక్తి శ్రీ బండి నారాయణస్వామి. గత పాతికేళ్లుగా ఎన్నో కథలూ, నవలలూ రచించారు. ఇప్పుడు ఆయన్ని సాహిత్య అకాడమీ అవార్డు వరించింది.

రెండేళ్ల క్రితం తానా నవలల పోటీలో బహుమతి పొందిన 'శప్తభూమి' నవలా రచయిత శ్రీ బండి నారాయణ స్వామి. ఆయనకి సాహిత్య అకాడమీ అవార్డు రావడం మనందరికీ గర్వకారణం.

శ్రీ స్వామికి తానాపత్రిక తరపున మరోసారి అభినందనలు.

కొత్త సంవత్సరంలో మీ ఆశలు ఫలించాలనీ... ఆశయాలు సిద్ధించాలనీ...

మరిన్ని పుస్తకాలు కొని, చదివి జ్ఞానం సంపాదించుకోవాలనీ, ఆశిస్తూ...

అభినందనలతో...

**సాయి బ్రహ్మానందం**

# Vadilal
Ice creams

## రుచికరమైన అనుభూతి

Relish the most authentic Indian treats from Vadilal,
a brand with a 100-year-old legacy of
serving goodness and happiness.




Made From 100% Milk

NO EGGS.
NO PRESERVATIVES.
NO ARTIFICIAL FLAVORS.



# President's Message

**JAYASEKHAR TALLURI**
*President*

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ, శ్రేయోభిలాషులకీ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు!

కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతూనే తానా - 'అమ్మ-నాన్న-గురువు - శతక పద్యార్చన' కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిందని చెప్పడానికి గర్విస్తున్నాను.

ప్రపంచం నలుమూలలా- అంటే, ఆంధ్రా, తెలంగాణా, అమెరికా, సౌతాఫ్రికా, దుబాయ్, తమిళనాడు, కర్ణాటక- ఇలా ప్రపంచంలో నలుమూలలా వున్న ఆరులక్షల పైగా విద్యార్థుల చేత, అమ్మ-నాన్న-గురువు శతక పద్య పఠనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆద్యులు, ప్రధాన సంధాత శ్రీ చిగురుమళ్ల శ్రీనివాస్‌కి తానా తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు.

తెలుగుభాషకీ, సంస్కృతికీ ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమాలు నిర్వహించాలన్నది తానా ముఖ్యోద్దేశ్యం. ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు జరపాలన్నది తానా అభిలాష.

రెండేళ్ల క్రితం తానా నవలల పోటీలో బహుమతి పొందిన శప్తభూమి నవలా రచయిత శ్రీ బండి నారాయణ స్వామికి సాహిత్య అకాడమీ అవార్డు రావడం మనందరికీ గర్వకారణం. శ్రీ నారాయణస్వామికి తానా తరపున మరోసారి అభినందనలు.

గత ఆరునెలలుగా ముప్పైకి పైగా స్కూళ్లల్లో విద్యార్థుల చేత సి.పి.యార్ క్యాంపులని తానా ఫౌండేషన్ నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా తానా ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఎంతో అకుంఠిత దీక్ష వుంటేనే ఇటువంటివి సాధ్యం. ఇవేకాకుండా తెలుగు రాష్ట్రాల్లో మరిన్ని సేవా కార్యక్రామాలు నిర్వహించడానికి ప్రణాళికలు చేస్తున్నాము.

ప్రతి రెండేళ్లకొకసారి తానా మహాసభలు జరుగుతాయి. తదుపరి తానా మహాసభలు, **2021**లో ఫిలడెల్ఫియాలో నిర్వహింపబడతాయి. ఈ సభలకి కన్వీనర్‌గా ఎన్నికైన రవి పొట్లూరికి అభినందనలు తెలుపుతూ, ఈ సభలు మరింత ప్రణాలికాబద్ధంగా జరగాలని ఆశిస్తున్నాను.

కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్నామంటేనే కొత్త ఆశయాలూ, తీర్మానాలూ, లక్ష్యాలూ చేసుకుంటాం. ప్రతి క్షణమూ కష్టపడితేనే అవి సాధ్యమవుతాయి. మీ ఆశలూ, ఆశయాలూ నెరవేరాలని ఆశిస్తూ...

మీ

**జయ్ తాళ్లూరి**

# TANA EXECUTIVE COMMITTEE - 2019-2021



**Jayasekhar Talluri**
*President*



**Anjaiah Chowdary Lavu**
*Executive Vice President*



**Satish Vemana**
*Past President*



**Ravi Potluri**
*Secretary*



**Sateesh Vemuri**
*Treasurer*



**Ashok Babu Kolla**
*Joint Secretary*



**Venkat Koganti**
*Joint Treasurer*



**Malli Vennam**
*Cummunity Services Coordinator*



**Sunil Pantra**
*Cultural Services Coordinator*



**Sirisha Tunuguntla**
*Women Services Coordinator*



**Lakshmi Devineni**
*International Coordinator*



**Lokesh Naidu Konidala**
*Sports Coordinator*



**Vinay Kumar Maddineni**
*Councilor-at-large*



**Harish Koya**
*Chairman*
*Board of Directors*



**Niranjan Srungavarapu**
*Chairman*
*TANA Foundation*

# REGIONAL COORDINATORS


**Suresh Kakarla**
*Appalachian*


**Anil. C. Uppalapati**
*Capital*


**Sambaiah Dodda**
*DFW*


**Satish Chundru**
*Mid-Atlantic*


**Vijay Krishna Chilmakur**
*Midwest*


**Koteswara Rao Kandukuri**
*New England*


**Raja Kasukurthi**
*New Jersey*


**Sumanth Ramsetti**
*New York*


**Kiran Duggirala**
*North*


**Saivinodh Thotakura**
*North Central*


**Devendra R Lavu**
*North West*


**Rajanikanth Kakarla**
*Northern CA*


**Srinivasa R. Yalavarthi**
*Ohio Valley*


**Naveen Kalagara**
*Rocky Mountains*


**Kiran Gogineni**
*South East*


**Sridhar Talluri**
*South Central*


**Murali Talluri**
*South West*


**Suresh C. Kandepu**
*Southern CA*

# TANA BOARD OF DIRECTORS - 2019-2021



**Harish Koya**
*Chairman*



**Murali Vennam**
*Secretary*



**Jagadish Prabhala**
*Treasurer*



**Dr. Hanumaiah Bandla**
*Director*



**Srinivas Lavu**
*Director*



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*President*



**Satish Vemana**
*Ex Officio Member*
*Past President*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*Executive Vice President*



**Ravi Potluri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Sateesh Vemuri**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Niranjan Srungavarapu**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*



**Ravi Mandalapu**
*Ex-Officio Member*
*Secretary, TANA Foundation*



**Sasikanth Vallepalli**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2019-2021



**Niranjan Srungavarapu**
*Chairman*



**Ravi Mandalapu**
*Secretary*



**Sasikanth Vallepalli**
*Treasurer*



**Hema C Kanuru**
*Joint Secretary*



**Ramakanth Koya**
*Trustee*



**Ravi Samineni**
*Trustee*



**Bhakta Balla**
*Trustee*



**Srinivas Chand Gorrepati**
*Trustee*



**Sivaram Yarlagadda**
*Trustee*



**Viswanatha Nayunipati**
*Trustee*



**Rao Yalamanchili**
*Trustee*



**Venkata R Yarlagadda**
*Trustee*



**Srikanth Polavarapu**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Jayasekhar Talluri**
*Ex-Officio, President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________

Address: ______________________________

Email Address:______________________ Phone:________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ______________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________

Billing Address: ______________________________

CV Code: ____________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

# Best Wishes to TANA Members



***Jay Talluri and Family*** - ***TANA President***



***Anjaiah Chowdary Lavu and Family*** - ***TANA Exwcutive Vice President***

# Best Wishes to TANA Members




***Ravi Potluri and Family*** - ***TANA Secretary***



***Sateesh Vemuri***
***TANA Treasurer***

# Best Wishes to TANA Members



***Harish Koya and Family** - Chairman, TANA Board of Directors*




***Niranjan Srungavarapu and Family** - Chairman, TANA Foundation*

# Best Wishes to TANA Members




***Jagadish Prabhala and Family*** - ***Treasurer, TANA Board of Directors***



***Venkat Koganti and Family***
***TANA Joint Treasurer***

# Best Wishes to TANA Members



***Malli Vemana and Family***
***TANA Community Services Coordinator***



***Sunil Pantra and Family***
***TANA Cultural Services Coordinator***

# Best Wishes to TANA Members



***Laxmi Devineni and Family** - TANA International Coordinator*



***Lokesh Naidu Konidala and Family***
*TANA Sports Coordinator*

# Best Wishes to TANA Members



**Suresh Kakarla and Family** - *TANA Regional Coordinator, Appalachian*



**Satish Chundru and Family**
*TANA Regional Coordinator, Mid-Atlantic*

# Best Wishes to TANA Members



***Raja Kasumarthi and Family***
*TANA Regional Coordinator*
*New Jersey*



***Rajanikanth Kakarla and Family***
*TANA Regional Coordinator*
*Northern California*

## Best Wishes to TANA Members



*Naveen Kalagara*
*TANA Regional Coordinator, Rocky Mountains*



# Best Wishes to TANA Members

bestbrains
LEARNING CENTERS

Celebrating 150 Locations



bestbrains
LEARNING CENTERS

Best Brains
wishes everyone a happy and prosperous New Year.



**Ajay Sunkara**
(224) 595-4494

For franchises contact:
**(800) 582 - 0360**
email: franchise@bestbrains.com
www.bestbrains.com

**Anil Uppalapati**
(309) 310-9546

## Start your own
# LEARNING CENTER
## with the help of
# Best Brains

**About Best Brains**

- Franchising Since 2014
- 150+ Locations
- $30,000-$50,000 Setup Cost

# అమ్మా నాన్న గురువు - శతక పద్యార్చన

**“తానా - అమ్మా నాన్న గురువు పద్యార్చన - ఒక భాషా సాంస్కృతిక ఉద్యమం”**

**శ్రీ తాళ్లూరి జయశేఖర్**
తానా అధ్యక్షులు




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) తలపెట్టిన ‘అమ్మ నాన్న గురువు శతక పద్యార్చన’కు అత్యంత వైభవంగా శుభారంభం జరిగిందని, ప్రపంచవ్యాప్తంగా కనీవినీ ఎరుగని రీతిలో ఇప్పటి వరకు 5 లక్షల మంది విద్యార్థులు పాల్గొన్నారని, ఇంకా ఈ సంఖ్య పెరుగుతుందనీ, ఇది సాహితీచరిత్రలో అపూర్వమైన, అద్భుతమైన ఘట్టంగా నిలుస్తుందని, ఇది ‘కన్నవారికి కనకాభిషేకం... పద్యానికి పట్టాభిషేకం... అమ్మ భాషకు అమృతాభిషేకం...’ వంటిదని, తానా అధ్యక్షులు శ్రీ తాళ్లూరి జయశేఖర్‌గారు అన్నారు.

అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ముఖ్య అతిథిగా హాజరై స్వయంగా తాను పద్యాలు కంఠస్థం చేసి పాడి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన ఒక ప్రకటన చేస్తూ.... “జనవరి 6వ తేదీన ప్రపంచవ్యాప్తంగా తెలుగు విద్యార్థులకు ‘అమ్మానాన్న గురువు - శతక పద్యార్చన’ నిర్వహించామని, శత శతక కవి శ్రీ చిగురుమళ్ల శ్రీనివాస్‌గారు రచించిన అమ్మశతకం, నాన్నశతకం, గురువుశతకాలలోని పద్యాలను విద్యార్థులందరూ కనీసం ఒక్కొక్క శతకంలో నుంచి పది పద్యాల చొప్పున మొత్తం ముప్పై పద్యాలు కంఠస్థం చేసి సామూహికంగా గానం చేయటం ఈ కార్యక్రమంలోని విశేషమని” ఆయన అన్నారు.

అమ్మానాన్న గురువుల పట్ల ప్రేమ, అభిమానం, గౌరవం పెరిగే విధంగా తెలుగుభాషా సంస్కృతుల పరిరక్షణ, మానవతా విలువలు ప్రోదిగొల్పుట వంటి మహనీయమైన లక్ష్యాలతో ఈ పవిత్రమైన యజ్ఞంను తానా తల పెట్టిందని, ఈరోజు అది ఎంతో విజయవంతంగా జరిగిందని, భాషా సంస్కృతుల పరిరక్షణార్థం ఈ బృహత్ యజ్ఞం కొనసాగుతుందని ఆయన అన్నారు.

రెండు తెలుగు రాష్ట్రాలు, ఒరిస్సా, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు,మరియు అమెరికాలోని న్యూయార్క్, ఫిలడెల్ఫియా, కొలంబస్, బేఏరియా కాలిఫోర్నియా, హారిస్‌బర్గ్ వంటి దాదాపు ముప్పై నగరాలలోని తెలుగు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని తెలుగు భాషాభిమానాన్ని, అమ్మ నాన్న గురువుల పట్ల ప్రేమాభిమానాలను ఏకకాలంలో చాటారని తెలియజేశారు.




ఎక్స్‌టాన్, ఫిలడెల్ఫియా

ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పద్యాలు నేర్చుకుని రాగయుక్తంగా ఆలపించారని, ఈ ప్రక్రియను నిరంతరం కొనసాగిస్తామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమం ఇంత గొప్పగా విజయవంతం కావాలని తమ అమూల్యమైన ఆశీస్సులు అందించిన కళాతపస్వి శ్రీ విశ్వనాథ్ గారికి, సినీ గేయ రచయిత చంద్రబోస్‌గారికి, జె.డి లక్ష్మీనారాయణగారికి, తనికెళ్ల భరణిగారికి, వందేమాతరం శ్రీనివాస్‌గారికి, గాయిని సునీతగారికి, పెద్దలందరికీ నా



వనపర్తి

కొత్తగూడెం



యొక్క ధన్యవాదాలు.

ఈ కార్యక్రమంలో ఎంతో సహకరించిన శ్రీ శ్రీనాథ్ కుర్రా, తెలుగుటైమ్స్ శ్రీ సుబ్బారావు చెన్నూరికి  ప్రత్యేక ధన్యవాదాలు.

ఈ బృహత్ యజ్ఞంలో మాకు సలహాలు సూచనలు అందించిన గురుతుల్యులు డాక్టర్ జంపాల చౌదరి, కార్యదర్శి పొట్లూరి రవి, బోర్డ్ ఛైర్మన్ హరీష్ కోయ, ఫౌండేషన్ ఛైర్మన్ నిరంజన్ శృంగవరపు, ప్రెసిడెంట్ ఎలెక్ట్ అంజయ్య చౌదరి, పాస్ట్ ప్రెసిడెంట్ సతీష్ వేమన, సంయుక్త కార్యదర్శి అశోక్ కొల్లా, ఉమెన్స్ కో ఆర్డినేటర్ శిరీష తూనుగుంట్ల, రామ్ సుమంత్, రాజా కసుకుర్తి, సతీష్ చుండ్రు, రవి సామినేని, శ్రీని యలవర్తి, రామ్ చౌదరి ఉప్పుటూరి, నాగరాజు నలజుల, కృష్ణ నందమూరి, లక్ష్మి ముద్దన,



భద్రాచలం

ఆర్మూరు



మామిళ్లగూడెం, ఖమ్మం



రంగసాయిపేట, వరంగల్

ఇతర సభ్యులందరికి పేరుపేరునా మా ధన్య వాదములు.

ఈ కార్యక్రమంలో సేవలందించిన పనిచేసిన మా జిల్లా, ప్రాంతీయ సమన్వయకర్తలకు, పాఠశాలల యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, బాలబాలికలకు అందరికీ కూడా మా యొక్క హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ పాల్గొన్న ప్రతి పాఠశాలకు తానా ప్రశంసాపత్రాలను త్వరలో అందజేస్తామని ఆయన తెలియజేశారు.





ఆదిలాబాద్



పాల్వంచ,






మందమర్రి

జగిత్యాల



# అమ్మ నాన్న గురువు శతక పద్యార్చన

లంకలపాలెం హైస్కూల్, విశాఖపట్నం



సూర్యాపేట





మహబూబ్‌నగర్



యజ్ఞ మోడల్ స్కూల్, రాజుపేట, భద్రాచలం





కాకతీయ హైస్కూల్ ఖమ్మం








త్రివేణి స్కూల్, హైదరాబాద్



# అమ్మ నాన్న గురువు శతక పద్యార్చన







దేవ్ మోడల్ స్కూల్








జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్
మధిర, ఖమ్మం



# కప్పట్రాళ్లలో సంక్రాంతి సంబరాలు

కర్నూలు జిల్లా కప్పట్రాళ్ల గ్రామంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో జనవరి 12వ తేదీన సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలకు ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి శ్రీ గుమ్మనూరు జయరామ్, విశిష్ట అతిధులుగా కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, కర్నూలు ఎస్పీ ఫక్కీరప్ప, సెంట్రల్ ఇంటలిజెన్స్ డిప్యూటీ డైరెక్టర్ ఆకే రవి కృష్ణ ఐపీఎస్, ముప్పా రాజశేఖర్ తదితరులు విచ్చేసి ఆటల పోటీలలో పాల్గొన్నారు. దేవి యాడ్స్, కోరమాండల్ ఇంటర్నేషనల్ సంస్థలు కూడా ఈ సంబరాలకు తమ సహకారాన్ని అందజేస్తున్నాయి.




సంక్రాంతి సంబరాలలో భాగంగా పురుషులకు, మహిళలకు, విద్యార్థులకు 21 విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.




గతంలో ఫ్యాక్షన్ కోరల్లో చిక్కుకుని అత్యంత సమస్యాత్మక గ్రామంగా పేరొందిన కప్పట్రాళ్ల గ్రామం 2015 నుండి అప్పటి ఎస్పీ ఆకే రవి కృష్ణ, తానా సహకారంతో అభివృద్ధి మార్గంలో పయనిస్తూ ఇతర గ్రామాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తోంది.

















# TANA FOUNDATION
# EYE CAMPS

An eye screening camp is a systematic way of reaching the rural patients who would otherwise not travel to the nearby city for eye care. The eye screening camps are conducted as a partnership between TANA Foundation, the Eye Hospital, and the relatives and friends who live in or near the village where the camp is conducted. The relatives of the donor living in the village take on the responsibility for making the arrangements at the venue of the camp, spreading the word in the surrounding villages and organizing the camp. A team of ophthalmologists, ophthalmic assistants, and camp coordinators from the hospital visits the village where the camp is held.

**A donation of $1000 will help sponsor a camp at the village of your choice. It could very well be the village you grew up in or you had the opportunity to visit when growing up.**

Sankara eye hospital, Guntur/Rotary eye hospital will do up to 60 free eye operations per camp for the $1000 paid. Any additional surgeries donor pays $10 per each surgery through TANA. The sequence of steps it takes to screen, transport, and conduct the surgery are as follows:

- The patients are screened to determine their eyesight problem
- Those found in need of cataract surgery are tested for inter-ocular pressure
- Patients are then screened for high blood pressure and blood sugar
- The patients who do not have any health complications and are deemed to be in need of cataract surgery are subjected to a final screening by the ophthalmologist
- Patients are then transported to the hospital by bus
- The patients stay overnight at the hospital and are operated the next day.
- After staying overnight, the patients are checked to ensure that there are no complications and are then transported back to their village.

The patients are provided with free food and accommodations needed during their short three-day stay at the hospital. The patients are then provided with post-operative medication, and two follow up visits.


***Further Details, Please Contact***

**Venkata Ramana Yarlagadda**

**Eye Camp Coordinator, Trustee; Yarlagadda9@gmail.com, 601-212-3298 Or**

**Niranjan Srungavarapu**

**Foundation Chair / www.tanafoundation.org**

# కృష్ణాజిల్లా, కలవపాములలో తానా ఉచిత కంటివైద్య శిబిరం

తానా ఫౌండేషన్ మరియు ఉయ్యూరు రోటరీ కంటి ఆసుపత్రి సంయుక్తంగా డిసెంబర్ 8న కృష్ణ జిల్లా కలవపాముల గ్రామములో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాత శ్రీ వెల్లంకి కిశోర్, నార్త్ కరోలినా. ఈ క్యాంపులో సుమారు 300 మందికి కంటి పరీక్షలు నిర్వహించబడినవి. వారిలో 98 మందికి కంటి ఆపరేషన్స్ అవసరమని గుర్తించి, వీరందరికి ఉయ్యూరు రోటరీ కంటి ఆసుపత్రిలో ఉచితముగా ఆపరేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమ దాత కిశోర్ వెల్లంకి గారికి తానా ఫౌండేషన్ హృదయపూర్వక ధన్య వాదములు తెలియజేస్తోంది

ఉచిత కంటి చికిత్స క్యాంపులు మీ గ్రామంలో నిర్వహించదలచిన వారు తానా ఫౌండేషన్‌ను కానీ లేదా yarlagadda9@gmail.comను కానీ సంప్రదించగలరు. 1000 డాలర్లతో ఎంతోమందికి మీ గ్రామములో కంటి చికిత్స క్యాంపు నిర్వహించి కంటిచూపు ప్రసాదించగలరు.








TANA FOUNDATION
In Association with
ROTARY EYE HOSPITAL, VUYYURU
FREE
EYE CAMP
FREE EYE SCREENING &
EYE SURGERIES
Niranjan Srungavarapu
Chairman of TANA Foundation
JAY TALLURI
TANA President
8th
DECEMBER
2019
Venkata Ramana Yarlagadda
Place :
Kalavapamula, Vuyyuru Mandal, Krishna Dt
Sponsor:
SRI KISHORE VELLANKI
North Carolina, USA
To Sponsor Eye camps
Please contact Venkata R Yarlagadda at yarlagadda9@gmail.com









# 2020 Shelter Cooking in Portland, Oregon

TANA NW region volunteers started the new year with a humane event by cooking and serving meals at Salvation Army, Portland on 4th January, 2020.

Thank you volunteers- Brahmaiah Patibandla, Jagan Bikkina, Mahesh Nalasani, Bobby Vemuri and NW regional coordinator, Dev Lavu. A very special thanks to our sponsors for this month, Ashok and Priya Gutthikonda.














MEDICAL INSURANCE
FOR VISITORS TO USA
New York
OUR SERVICES
USA VISITOR INSURANCE
INTERNATIONAL TRAVEL INSURANCE
SCHENGEN / EUROPE INSURANCE
TRIP CANCELLATION INSURANCE
INTERNATIONAL STUDENT INSURANCE
NEW IMMIGRANT INSURANCE
MURALI TALLURI
FOUNDER
+1 (512) 917-8686
murali@visitorsplaza.com
VISITORS PLAZA
Visitors Medical Insurance Experts
www.visitorsplaza.com | info@visitorsplaza.com
1.800.610.2567

# TANA FOOD DRIVE AT FREMONT, CA




As part of giving back to the community TANA West Team & AP Janmabhoomi donated $5000 worth of Non perishable Food Items @ Abode Services Home less shelter in Fremont, CA on 12/08/2019 to help feed the hungry in this holiday season.

Thank You TANA President Jay Talluri garu and TANA community services coordinator Malli Vemana garu for the initiative. Thank you Jayaram Komati Garu for your great support and time spend with us at Homeless shelter.

TANA EC Team Rajanikanth Kakarla (Northern California Regional Coordinator), Sateesh Vemuri Garu (Trasurer), Bhakta Balla Garu (Foundation Trustee) and Venkat Koganti (Joint Treasurer) is initiated with this food drive.

Rajanikanth Kakarla (TANA Regional Coordinator) introduced TANA Team members Bharath Muppirala, Srikanth Bollineni, MV Rao Garu, Lakshmikanth Gadiraju, Veeru Vuppala Garu, Yaswanth Kudaravalli, Ram Thota, Hari Gakkani and other committee members spending 6 to 7 hours time.

Thank you for your great support from Krishna Gompa, Gokul Rachiraju, Murali Alapati Garu, Srikanth Doddapaneni, Mike Bandla Garu, Srinivas Vallurupalli Garu, Bhaskar Vallabhaneni, Jithendra Kothapally, Venkat Koduru Garu, Karun Veligati and Hari Gakkani.


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America




TM 7108 H


FoodDrive
MAC & CHEESE
Soup


SPAM
CHICKEN BREAST
UDON
Kam Yen
Chinese Style



# గ్రామ్యమా? వాడుకభాషా?

## విశ్వనాథ సత్యనారాయణ

...అసలు గ్రామ్యం అంటే మన పూర్వుల ఉద్దేశ్యమేమిటి? మనమేమనుకుంటున్నాము! పూర్వుల ఉద్దేశ్యం అసభ్యమైన భాష అని, కొన్ని బజారు మాటలు నలుగురు పెద్దమనుష్యుల్లో సభలలో మాటాడరానివి వుంటాయి. అవి పూర్వం సంస్కృతంలో కటిగల్లాదులట్లాంటివి, చన్నులు ఇప్పుడు అలాంటిది.

సభలలో మాట్లాడేది సభ్యం... ఈ వాడుకభాష సభలలో, అది గ్రామ్యం అనేవారు కూడా మాట్లాడుతున్నారు. బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారి ఉపన్యాసం రక్తిగా వుంటుంది అంటే యెందుకని? వారు వాడుకభాష ప్రయోగిస్తారు. కాకుధ్వని వాడుక భాషలోనే వున్నది. గ్రాంధికభాషలో కాకువు సాధించుకోవాలి. గ్రాంధికభాషావాది అన్నకొద్దీ కాకువు రమ్యత తెలియనివాడని అర్థ ఎము.

ఈ కాకువు గ్రాంధికభాషలో ఇమిడ్చేటందుకు తిక్కన్న పడ్డ కష్టం భగవంతుడికి తెలుసు. అందుకనే భాగవతం చెప్పటం కష్టం, భారతం చదవడం కష్టమనీ అంటారు. భాగవతంలో వేదాంతర్థం పెగలదు. భారతంలో కాకుస్వరం తెలియదు. అది తెలియకనే భారతంలో ఏముంది అంటారు కొందరు.

కాకువు అంటే భావద్యోతకానికి ఉచ్ఛారణలో చూపే ఒడుపు ఒక భాషా సామర్థ్యం ఆ భాషలో కాకు ధ్వనిని పట్టి తెలుస్తుంది. ఆ కాకుధ్వనిని గ్రాంధికభాష కన్నా వాడుకభాష మిక్కిలిగా ప్రయోగిస్తుంది. వాడుకభాష అంటే ప్రత్యయాల మార్పు మాత్రమేగా అనుకోవచ్చు. నేటి కొందరు కవుల భాష ప్రత్యయాలు మారిస్తే, వాడుకభాష కన్న అమిత కనాకష్టం అవుతుంది. ఏ శ్రీనాధుడి కవిత్వమో ప్రత్యయాలు మారిస్తే దానికి గ్రామ్యత్వం సిద్ధించదు.

ఈ వాడుకభాష ఎందుకు వద్దు అంటే పండితులు చెప్పే కారణాలు ఏమిటంటే ఇందులో శబ్దాలు యిష్టం వచ్చినట్లుగా మారుతున్నవి. ఆ మార్పుకు హద్దులేదు. అందువల్ల గ్రాంధికభాష మారిపోతుంది అని. మార్పుకు హద్దులేదూ అంటే హద్దు వున్నది. గోడని ఎవ్వరూ 'గేడ' అనరు. 'చూడడం' 'చూట్టం' అవుతుంది. 'ఒక్కరితకు' యాభై రూపాలు వ్రాసిన వ్యాకరణం ఈమాత్రం చెయ్యలేదూ?

బ్రహ్మశ్రీ ఆచంట సాంఖ్యాయన శర్మగారు మన దేశానికి భీష్ములవంటివారు. వారు అన్నారు గదా, 'ఈ క్రొత్త భాషవల్ల భారత భాగవతాలు మూలపడతవి,' అని. ఈ భాష వల్లనే అట్లా జరిగే

టట్టయితే అది యిదివరకే జరగాలి. బొబ్బిలి పాటలు, కామమ్మ కథలు, రామదాసు కీర్తనలు, కొంతదాకా త్యాగరాయ కృతులూ ఇవన్నీ వాడుకభాష లోనే వ్రాయబడ్డవి. అవ్వీ అచ్చుపడ్డవి. దానివల్ల భారత భాగవతాలకు వచ్చిన నష్టం లేదు అన్నా.

ఈ భాష చదివితే పిల్లలు పాడయిపోతారు అన్నారు. ఈ యూనివర్సిటీవారూ, గవర్నమెంటు వారూ పెట్టే గ్రాంథిక నామక గ్రంథాల వల్ల పాడవు తారేగాని, శక్తిగల జీవంగల నుఇకారం ప్రయోగించిన వాడుక భాషాగ్రంథాలు చదివితే చెడిపోరు అంటాను.

భాష స్వభావం తెలుసుకోకుండా గ్రంథస్థ భాషలో వున్న ప్రత్యయాలకి మాత్రమే అగౌరవం కలిపిస్తే దానివలన భాషకి చాలా నష్టం వుంది. పిల్ల లకి అటువంటి భాష నేర్పరాదు. ఆ భాష తగినంత జీవంగల భాష అయివుండాలి. నిర్జీవమైతే గ్రాంథిక భాష అయినా పిల్లలకు నేర్పకూడదు. గ్రాంథికభాష అన్న పేరుతో తప్పురూపాలు కోటానుకోట్లుగా వున్న భాష (ఇప్పటి స్కూళ్లలో పెట్టే పుస్తకాలభాష) వాళ్లకి నేర్పరాదు. సామాన్యంగా పిల్లలచేత నేడు స్కూళ్లలో చదివించే నవలలూ అవ్వీనీ కుర్రవాడికి భాషలో వుండే శక్తిని తెలియనియ్యడంలేదు. భాషాశక్తి కారం కలో, కాకువులోనూ, హృదయోద్వేగం ప్రకటించే మాటల్లోనూ వుంటుంది. ఆ శక్తి తక్కిన రచనలలో సమృద్ధిగా వుంది. కొందరి కవులల్లో అది కనపడనే కనపడదు.

'వచ్చుచున్నది', 'వస్తున్నది', 'వస్తోంది' అన్న రూపాల దగ్గరకాదు తగాదా. బాహుళ్యం మీద, భాషా స్వభావం మీద. ఈ రూపాలన్నీ కూడా వాడికి తెలియ వలసిందే. అవి వాడే చోట్లు వేరుగా వుంటవి. పసి పిల్లలకి చెప్పే చిన్ని చిన్ని కథల్లో 'వస్తోంది' అని వాడ వచ్చు. యింకేదైనా అయితే 'వస్తున్నది' అనవచ్చు. 'వచ్చుచున్నది' గ్రాంథిక భాషారూపం తెలిసే టందుకు.

మన భాషలోకి యితర దేశ్యాలు యధేష్టంగా ప్రయోగించవచ్చు. 'ఫీలు' కూడా భాషలోకి వచ్చింది. 'సప్లయి' మొదలైనవి శబ్దరత్నాకరంలోనే వున్నవి. 'వస్తాడు' అన్నది నింద్య గ్రామ్యం. ఇది యెట్లా వుందంటే, దొరగారితో కలిసి 'టీ' త్రాగవచ్చు కాని పంచముణ్ణి దగ్గరకు రానీయరాదు. మహమ్మ దీయుడికి శూద్ర మర్యాద వచ్చింది. దొరకి దొర మర్యాదే సిద్ధించింది. మాలవాడికి?

భాష ప్రవాహిని మారుతూ వుంటుంది. కనుక మారే భాషని పట్టుకోటానికి వీలులేదు అని భాషా వాదుల తర్కం. దీనికొక పండితులు చక్కని అభ్యం తరం చెప్పారు. ఏమనీ అంటే అవును మారటం స్వభావం, ప్రకృతిలో ఆ దోషం వున్నది. ఆ దోషం తీసివేసేందుకే మేము దాన్ని యిట్లా వుండాలని నిశ్చయించాము. దాన్ని సూత్రబద్ధంగా చేశాము అని. ఇది బాగుంది. కాని సూత్రబద్ధం చేయక మునుపు ఆ భాష యొక్క పరిణామానికి, దాని వైశాల్యానికి ఎడమిచ్చి చెయ్యాలా? వద్దా! కుర్రవాణ్ణి అల్లరిచిల్లర గా తిరగనీయవద్దు. అయిదయింతరువాత వాడు ఆడుకోవద్దూ? యింట్లో అదేపనిగా కూర్చుంటే గుదు లెత్తి బోదకాళ్లు వస్తవి. మన భాషకిదివరకే బోద కాళ్లు వచ్చినై. కొంచెం కాలు సాగనివ్వాలి.

మార్పు కోసమే మార్పు కాదు. వాడుక భాషలో చెప్పే కొన్ని భావాలు సరిగా తెలియజెయ్యటానికి గ్రాంథికభాషకి సామర్థ్యం చాలదు అని, పూర్వం నన్నయ్యగారు నిబంధించిన నిబంధన చాలకనే భాష యింతగా మారిపోయిందని, కనక ఆ సామర్థ్యం ఎంతవరకు వుందో అంతవరకూ వదలిపెట్టవలెనని అప్పుడు దానికి సూత్రాలు నిర్మించు. నీ సూత్రాలు దాటడెవ్వడూను.

అట్లా అయితే వాడుకభాషకే సామర్థ్యం చాలదు. వాడుకభాష వాడుకలో వున్న భావాలని మాత్రమే చెబుతుంది. గ్రాంథికభాషలో మనకు వాడుకలో లేని భావాలు చెప్పవలసి వస్తుంది. పైగా గ్రాంథికభాషకి అటువంటి భావాలతోనే యెక్కువ పని వుంటుంది, అని అన్నారు. అవును ఆ భాషా సామర్థ్యము ఆ భాషది. ఈ భాషాసామర్థ్యం యీ

భాషది. రెండునూ కావలయుననే నా వూహ.

నిజమైన మాటకి పద్యము, గద్యము రెండే మార్గాలు. మూడవది పాట ఏ భాషలోనైనా వుండవచ్చు. పద్యము గ్రాంధికభాషలో వుండాలి. గద్యము వాడుకభాషలో వుండాలి. పద్యము ఎందుకు గ్రాంధిక భాషలో వుండాలి అంటే, ఛందోబద్ధమైన భాషకు పద్యమూ, పద్యానికి ఛందోబద్ధమైన భాషా సరిపోయినది. ఇదివరకు మనవాళ్లు సృష్టించి యేర్పరచిన వృత్తభేదాలు గ్రాంధిక భాషాస్వరూపానికి తగిపోతవి. వాడుకభాషలోనే పద్యాలు వ్రాయాలి అంటే, ఆ వృత్తాలు మారాలి.

వచనంలో వాడుక భావాలు చెప్పటానికి వాడుకభాష కుదిరినట్లుగా గ్రాంధికభాష కుదరదు. వాడుకలో లేని భావాలకు గ్రాంధికభాష కుదరవచ్చు. మిక్కిలి వాడుకలో వుండే భావాలు ఆ భాషలో చెప్పటం పరమ అసహ్యం.

ప్రాంతీయ శబ్దాలు అని తోసివేయటం గ్రాంధిక భాష చేయదు. ఆ విషయంలో గ్రాంధికభాష భాషా వైకల్యం పరిగణించిందన్నమాట. అట్లా తప్పు పట్టుకుంటే వాడుకభాష తన వైశాల్యం సంకుచిత పరచుకుంటోంది అని అర్థం. ప్రాంతీయ శబ్దాలు భాషాదేవి విస్తారమైన తనువు. అవి తీసేస్తే ఆవిడ గుజ్జు అయిపోతుంది. కావలిస్తే ప్రాంతీయ శబ్దాల పట్టికలు ఇవ్వవచ్చును.

*జయంతి పత్రిక, 1927*






జీవితాంతం కవిత్వం గురించి తెలుసుకున్నా ఇంకా తెలుసుకోవాల్సింది చాలా మిగిలే ఉంటుంది. కవిత్వం పరిమేయత అనంతం. అఫ్సర్ కవిత్వం ఒక సన్నటినదిలా ఏ కొండ పొత్తిళ్ళలోనో మొదలై, పల్లెల స్వచ్ఛతని వొరుసు కుంటూ, పట్నాల ***complexity***ని అడ్డంగా కోస్తూ, సమూహానికి చేరువయే దిశగా ప్రయాణించి సముద్రంలో కలిసి, అవిశ్రాంతంగా ఆ సముద్రపు గోసని విప్పి చెబుతుంది. అఫ్సర్ కవిత్వంలో ఒక పర్సనల్ టచ్ ఉంటుంది. ఆయన ఏ ఎత్తులో నిలబడి రాసినా ఆయన వాడే డిక్షన్ ఆ ప్లేన్ లో మనం సులభంగా మనగలగడానికి, సహానుభూతి పొందడానికి మనల్ని చేయిపట్టి నడిపిస్తుంది. అనంతమైన విషయాన్ని మనకు అతిదగ్గరైన ఓ రెండు పదాల్లోకి కుదించి అందిస్తుంది అఫ్సర్ కవిత్వం. లోతుల్లోకి మునగాలనుకున్న వారికి ***inch wide mile depth,*** హాయిగా నడవాలనుకున్న వారికి *mile* ***wide inch depth*** అఫ్సర్ కవిత్వం. అఫ్సర్ వాక్యం, మనందరి అస్తిత్వం. అలుపెరగని వాక్యానికి 'అప్పటినుండి ఇప్పటిదాకా' ఒక చిన్న విడిది... ఎదురుకుందాం రండి.

# యీవాళే యేరుకున్న ఆకులు కొన్ని

అఫ్సర్

*1*

నువ్వొక చెట్టులాగా నిలబడి వుంటావ్ కొన్ని వందల మాటల్ని మారాకు వేస్తూనో, పూలలోకి తర్జుమా చేస్తూనో! వాటిల్లో వొకటీ రెండూ నాపైన వాన కురుస్తాయ్. యిక ఆ రోజంతా తడుస్తూనే వుంటాను. తడుస్తూ తడుస్తూ నీలోకీ నాలోకీ మనిద్దరికీ తెలియని యింకేదో సరస్సులోకీ, కొండ అంచులోకీ, గాలి వాలులోకీ, మబ్బు వంకీలోకీ-

అప్పటిదాకా మనిద్దరమూ యెవరికీ దొరకని చిన్ని పక్షులం. లోపలెక్కడో ముక్కుల కొనలు కరచుకుంటూ కిచకిచల్ని గాలిలోకి రవాణా చేస్తూ వుండి వుంటాం. యీలోకం యింకెవరిదీ కాదని తెలిసిపోయిన రహస్యాన్ని దాచుకుంటూ వుంటాం. నువ్వు కాసేపు కురిశాక ప్రకృతి అంతా తడబడుతుంది నిజంగానే-

*2*

యీ రెండు కాళ్లూ చేతులూ పశ్చాత్తాపం మోస్తూ తిరుగుతూ వుంటాయా, వాటిలోపల నువ్వు యేరువై, యేరువాక వచ్చేస్తుంది. కొత్త నీటి తడి చల్లగా తాకుతూ వెళ్లిపోయి, ప్రతి అలా తన గుట్టు విప్పేసినప్పుడు తొణికిపోతుంది గట్టు. అప్పుడక్కడి గడ్డిపూలు, ఆకులు కూడా నిన్నే ప్రేమిస్తున్నాయని వొట్టు పెట్టు కుంటాయి.

వాన వొక miracle. నిజమే కానీ, అది అంతగా తడపడానికి నువ్వు అద్దిన మాటే దాని keyboard.

*3*

లెక్కపెట్టుకోవడం మానేశానులే,
యెన్ని చీకట్లు చుట్టేసి వూపిరి కోశాయో!
యివాళ యేరుకొచ్చిన యీ కొన్ని ఆకులు
వాటినే చూస్తూ వుండిపోతాను.
చెట్టు మీంచి తెగిపోయినా సరే,
అవి మారాకు వేస్తాయని నాకు మాత్రమే తెలుస్తుంది
అంత దూరాన నీకూ తెలుస్తుంది.



రచయిత అఫ్సర్ ఐదు కవితాసంపుటాలు, విమర్శనా వ్యాసాలు ప్రచురించారు. పది పైగా కథలు వివిధ పత్రికల్లో అచ్చయ్యాయి. అనేక కవితా సంకలనాలకి సంపాదకులు. కొంతకాలం 'సారంగ' అంతర్జాల వారపత్రికను నిర్వహించారు. నివాసం ఫిలడెల్ఫియా.

# సముద్రం పిల్లోడు




ఎమ్ఎస్‌కె కృష్ణజ్యోతి

'నీ జత పచ్చి,' సముద్రంకేసి తిరిగి కుడి ఎడమ చేతుల చూపుడు వేళ్లతో పచ్చి కొట్టి చిన్నా వెనక్కి తిరిగాడు.

'అరే, అలా అనకురా. పోవద్దురా,' అంటూ సముద్రం హోరు పెట్టింది. చిన్నా కరిగిపోయాడు. పరిగెట్టుకుంటా సముద్రం అలమీద పడి ఒళ్లంతా తడిపేసుకున్నాడు. కాసేపు అలాగే సముద్రంతో ఆడుకొని బడికి సమయం అవుతుందని ఇంటికి పరిగెత్తాడు. ఇప్పుడు మూడో తరగతి. పిల్లలతో సావాసం బడిలో చేరాకే. సముద్రంతో సావాసం మాత్రం అడుగులు వెయ్యడం నేర్చిన దగ్గరినుండే.



ఎప్పుడో ఓసారి, అంటే బాగా పసివాడప్పుడు అమ్మ ఎండబెట్టిన తాటాకు చేప కాల్చి చిన్నాకి తినబెట్టింది. కమ్మటి ఎండుచేపలు. తినగా తినగా ఇంకా తినాలనే ఆశ పిల్లాడిలో. రెండు తినిపించి మిగతావి పైన బల్లమీద ఎత్తిపెట్టింది. చిన్నాకి ఇంకా తినాలనిపించింది. కానీ వాడికి అందలేదు.

ఇంకోటి కావాలని పైకి చూబించి సైగలు చేశాడు.

'ఒద్దు. పొట్టలో నొప్పి చేస్తది. కాసేపాగి,' అమ్మ సాగదీస్తా, గారాబం చేస్తా చెప్పింది. కానీ ఇప్పుడు వాడికి గారాబం కాదు, కాల్చిన ఎండు చేపముక్క కావాలి.

అమ్మ ఇవ్వలేదు. చిన్నా అలిగాడు. అయినా ఇవ్వలేదు. రోషం పుట్టి జారిపోతన్న చెడ్డీ పైకి లాక్కుని సముద్రం దిక్కుకి నడస్తా వచ్చేశాడు. అమ్మ వాడు కనబడక ఆగాలు బోగాలు అయిపోయి ఏడస్తా వీధిలో పరిగెత్తింది. కనబడిన పిల్లనీ, తల్లినీ అడిగింది. ఎవరో చెప్పారు, చిన్నా సముద్రం దిక్కడకి తప తపా పరిగెత్తి వెళ్లాడని. తూర్పుకి పరిగెత్తింది.



ఎంఎస్‌కె కృష్ణజ్యోతి మొదటి కథ సవారి 2015 జులై తెలుగు వెలుగు మాసపత్రికలో ప్రచురింపబడింది. కొత్త పండుగ కథాసంపుటి ప్రచురించారు. విజయవాడ ఎస్ఆర్ఆర్ కాలేజీలో అధ్యాపకురాలు.

చిన్నా సముద్రం వంక తిరిగి ముక్కుల్లోనించీ, కళ్లల్లోనించీ నీళ్లు కారస్తా ఏడ్చాడు. వీడి ఏడుపుకి సంఘీభావంగా సముద్రం కూడా 'ఓ'మని గోస చేసింది. ఇంక రెండడుగులు వేస్తే పిల్లాడి పాదాలు అలల్ని తాకేస్తాయి. నాలుగడుగులు వేస్తే?

'రే, బుడకా' సముద్రం వొడ్డున గుంపులా చేరిన నలుగురు పిల్లల్లో ఒకడు చిన్నాని చూశాడు. కేక వేశాడు. కడలి సద్దుని తోసిరాజంటా ఉంది ఆ కేక. పట్టపుపాలెం పిల్లోడా మజాకా. కేక పెడితే సముద్రం సిగ్గుపడి వెనక్కిపోతది, తను వాళ్లంత గట్టిగా శబ్దం చెయ్యలేకపోతందని.

చిన్నావెక్కిళ్లు పెడతానే తిరిగి చూశాడు. పిల్లలు గుండ్రంగా కూచుని ఉన్నారు. అందులో ఇద్దరు లేచి చిన్నా దగ్గరికి వొచ్చి చెరో రెక్కా పట్టుకున్నారు. వాళ్లు తాటాకులతో మంట వేసి ఉన్నారు. తాటాకు కాడ తెడ్డుతో పచ్చి చేపల్ని అటూ ఇటూ తిప్పి కాలస్తన్నారు. పిల్లాడు బుడ బుడా నడస్తా వెళ్లాడు. కాల్చిన చేపముక్కలు గుమాలిస్తన్నాయి. పిల్లలు కాల్చిన చేపల్ని రెండు చేతుల మధ్యా మారస్తా, ఊది చల్లార్చి చిన్న చిన్న ముక్కలుగా చేసి చిన్నాగాడి బుల్లి బుల్లి చేతుల్లో పెట్టారు. కొన్ని నోటికి అందిచ్చి తినిపిచ్చారు. వాడు సముద్రం ముందర నిలుచుని వీటికోసమే ఏడ్చాడని పిల్లోళ్లకి తెలీదు. కానీ, 'సముద్రం పిల్లలికి' ఏడవడానికి, పేచీ పెట్టడానికి ఇంతకన్నా పెద్ద పెద్ద కారణాలు ఏముండవు.



అమ్మ పరిగెత్తుతా వచ్చింది. పిల్లోడిని చూసింది.

హమ్మయ్యో అని అనుకుంటా చిన్నాని పట్టుకుని, ఎత్తుకుని ముందు తన మొహం తుడుచుకుని, తరవాత వాడి మొహం తుడిచి ఇంటికి తీసుకొచ్చింది.

అమ్మ మొహం నిండా నవ్వే. ఇంటికొచ్చాక ముద్దుపెట్టి వాడు అడిగిన ముక్కలు రెండు పళ్లెంలో పెట్టి తినిపిచ్చింది. తను సముద్రం దగ్గరకెళ్లి ఏడ్చాడు. సముద్రం,

పిల్లోడు అడిగింది ఇప్పించి ఊరుకోబెట్టింది. అదే మొదలు. ఏది కావా లన్నా ముందు సముద్రానికి చెబుతాడు.

తెలుసా? అప్పటినుంచే వాడికి సముద్రంతో స్నేహం. సముద్రంతో ఆడతాడు, అలుగుతాడు, మాటాడతాడు, వింటాడు. అసలు శ్రద్ధపెట్టి తెలుసు కోవాలేగానీ, సృష్టిలో ప్రతి శబ్దానికీ అర్థం ఉంటది. పక్షుల కూతలకీ, చెట్ల రాపిడులకీ, భూమి కంపించి నప్పుడు చేసే గర్జనకీ. సముద్రఘోషకి కూడా. ఏదైనా పసిమనసుతో కుదురుగా వింటే తెలుస్తది.

ఒకోరోజు సొరచేప పిట్టు కావాలనిపిస్తది.

'సొర చేప' అని కేక పెడతాడు.

'ఓ,ఓ,ఓ' అని బదులు ఇస్తది సముద్రం. తరవాత ఇంటికెళ్లి సొర చేప పిట్టు కావాలి అని అమ్మకీ చెప్పేస్తాడు. అమ్మ ఎల్లంగారి పిల్లోడో, కాటంగారి మనవడో రోజువారీ వేటకి బోటుమీద వెళ్లబోతారు కదా, వాళ్లకి చెప్పేస్తది. వాళ్లు తెచ్చి ఇవ్వగానే ఒండి పెడతది.

కుంచమంత పిల్లాడు కొంచం పెద్దోడు అయ్యాక వాడే నేర్చుకున్నాడు, సముద్రంలో సంపదని ఒడిసిపట్టడం. చిన్ని బొజ్జకి ఎంత కావాలి? అంగుళం కొక్కెం చేతిలో వుంటే చాలు. కొక్కెం కన్ను దగ్గర దారం కట్టి, చుట్టూ మెరుపు కాయితాలు కడతాడు. దానిని ఒక ప్లాస్టిక్ సీసాకో, డబ్బాకో చుట్టి అలల మీద తేలతా ముందుకెళ్లి గేలం వేస్తాడు. కాసేపట్లోనే చేప దొరికిపోతది. తళుకు కాయితాన్ని చూసి సముద్రం చేప మోసపోతది. గేలానికి చిక్కుతది. సముద్రం చేపలు చెరువు చేపలంత తెలివిగలవి కాదు! వీటిని ఊరకనే మోసపుచ్చేచ్చు. అదే చెరువు చేపనుకో, ఉత్తుత్తి తళుకు కాయితాలకి చప్పున మోసపోవు. వాటిని బోల్తా కొట్టించాలంటే నిజం ఎరలు కావాలి. నిజం ఎర వేసినా ఒక్కోసారి ఎరని తినేసి గాలెం తుంచేసుకుని పోగలవు.

ఎండు చేపముక్క, సొరచేప పిట్టు కాకుండా వేరే సంగతి వొచ్చిపడింది ఇప్పుడు. స్కూలు బ్యాగ్ చినిగి పోయింది. నిన్న సాయంకాలం జరిగింది. పుస్తకాలన్నీ కింద పడిపోయాయి.

"ఒకసారి నోరు తెరు. లెక్కలు, తెలుగు పుస్తకాలు తీసి మళ్లీ పెట్టేస్తాను," సాయంత్రం బ్యాగ్‌తో చెప్పాడు. ఎప్పటినుంచో సముద్రంతో మాట్లాడే పిల్లాడు కదా. అలా అలవాటైపోయింది, అన్నింటితో మాట్టాడటం. బ్యాగు 'సరే' అన్నట్లు తన క్లిప్పుల నుంచి మిటకరించి చూసింది.

"ఎర్రోడా, వెర్రోడా, నీకు పొగురు పట్టిందిరా," అని నవ్వుకుంటా పుస్తకాలు తీసాడు. బ్యాగ్ పేరు ఎర్రోడు. అది మరీ ముద్దొచ్చినపుడు చిన్నా దానిని వెర్రోడా అని కూడా అంటాడు. లోపల కొన్ని చిత్తు కాయితాలు, దుమ్ము కనబడ్డాయి.

"నిన్ను దులిపేసి శుభ్రం చేస్తానే," అన్నాడు. బ్యాగ్ గమ్మగుంది. పుస్తకాలన్నీ బైట పెట్టి బ్యాగ్‌ని తిరగేసి విదిలించాడు. వెనక భాగం ఫట్టని బద్దలై పోయింది.

"ముందుగా చెప్పకూడదా, నేను చినిగిపోతానని. ఇప్పుడు ఈ పుస్తకాలన్నీ ఎలా ఇంటికి తీసుకెళ్లాలి?" చిన్నా ఎర్రోడిని విసుక్కున్నాడు. ఎర్రోడు నేలని కర్చు కుని పడున్నాడు. కిమ్మనలేదు. నాలుగుపక్కలా పరిశీ లించాడు. కింద బాగా చిరిగిపోయింది. పిన్నీసులు పెట్టినా పనికిరాదు. కొత్త బ్యాగ్ కావాలి. ఎలా?

బడి వదిలాక పక్క పిల్లల సంచుల్లో తన పుస్తకాలు సర్దుకుని ఉత్త బ్యాగ్ తలమీద పెట్టుకుని ఇంటికొచ్చాడు. అమ్మ గుమ్మంలోనే ఎదురొచ్చింది.

"ఎర్రోడు చినిగిపోయాడు. కొత్తోడు కావాలి," చూబిస్తూ చెప్పాడు.

"కొత్తదా?" అమ్మ చిన్నా వొంకా, బ్యాగ్ వొంకా చూసి భోరుమని ఏడ్చేసింది. ఈమధ్య ఇలానే జరుగు తుంది. ముందు ఇలా జరిగేది కాదు. ఇదివరకు చిన్నా ఏదైనా కావాలని అడిగితే,



"నాన్న వొచ్చాక కొంటాను," అనేది.

"నాన్న ఎప్పుడొస్తాడు?" ఆత్రంగా అడిగేవాడు చిన్నా.

"సముద్రంలో చేపలు గుడ్లు పెట్టే కాలం వచ్చినప్పుడు నాన్నొస్తాడు." చేపలు గుడ్లు పెట్టే బంగారుకాలం కోసం ఎదురుచూసేవాడు. పసిగుడ్లతో చేపలు సముద్రంలో సంబరం చేసుకునే కాలంలో వేటకి బోటుకి వెళ్లిన బెస్తవారంతా ఇళ్లకి వొచ్చి తమ తమ పిల్లల్ని భుజాలమీద ఎక్కించుకుని ఆడు కుంటారు. చిన్నా వాళ్ల నాన్న కూడా గుడ్లు పిల్లలై పెరిగే దాకా ఇంటి పట్టునే ఉండేవాడు. ఒక్క నిమిషం పిల్లాడిని ఒదలకుండా ముదిగారం చేసేవాడు.

మొన్నటిసారి గుడ్లు పెట్టేకాలం వొచ్చినాక చాలామంది నాన్నలు ఇంటికి వొచ్చారు. చిన్నా వాళ్ల నాన్న మాత్రం రాలేదు. అప్పుడు చుట్టూపక్కల జనాలు, పక్కూరి చుట్టాలు, మామ అందరూ చిన్నా ఇంటికి వొచ్చారు. అమ్మ ఎంతో ఏడ్చింది. మామ కూడా ఏడ్చాడు.

"ముందూ, వెనకా. అంతే. ఎంత ఏడ్చినా ఏం లాభం? దేవుడు ఓర్చలేక పోయాడు," అని ఏవేవో మాట్లాడారు.

చిన్నాకి తెలిసింది నాన్న సముద్రంలో చాలా లోపల ఉండిపోయాడని. ఒడ్డుకి తీసుకురావడం కుదరక సముద్రానికే నాన్నని ఇచ్చేశారు. వేటవాళ్లు అందరూ సముద్రం పైన బోటు మీద ఉండగా, నాన్న సముద్రం నీళ్ల లోపల ఉన్నాడు. బోటు మీదికి ఇంక రాడు.

అప్పటినించీ అమ్మ ఇంతే. ఏదడిగినా ఏడుస్తది. ఊరంతా అవ్వమ్మ పండగ చేసుకున్నప్పుడు ఏడ్చింది. పెద్ద పండక్కి మామ తన కోసం కొత్త చొక్కా తెస్తే చొక్కాని పట్టుకుని ఏడ్చింది. చెప్పు తెగిపోయినప్పుడు కొత్త చెప్పు కొనమంటే ఏడ్చింది. అమ్మ ఏడిస్తే బాగోదు. అందుకని పిల్లాడు ఈమజ్జ ఏదీ అడగటం లేదు. ఇవాళ మర్చిపోయి అడిగాడు. అమ్మని ఏడ్పిం చేశాడు.

"మరి రేపు బడికి పుస్తకాలు ఎలా తీసుకుని వెళ్లాలి?" చిన్నాకి తెలీలేదు. అమ్మ ఇంట్లో వెనక గదిలోకి వెళ్లింది. వెనకాలే కొంగు పట్టుకుని వెళ్లాడు.

"ఇందా. ఇందులో పెట్టుకో," అమ్మ అటూ ఇటూ వెతికి చిన్న బియ్యం గోతం చేతిలో పెట్టింది.

"ఇందులోనా?" దానిని అటూ ఇటూ తిప్పి చూశాడు. నచ్చలేదు. కానీ ఆ సంగతి అమ్మకి చెప్ప లేదు.

పుస్తకాలు గూట్లోకి తోసేసి, చినిగిపోయిన బ్యాగ్ పట్టుకుని సముద్రం దగ్గరికి పరిగెత్తాడు. ఒడ్డునున్న ఇసక ఉత్త ఆకతాయి. కాళ్లు దొరకబుచ్చుకుని లోనికి గుంజా లని చూస్తది. ఇసకలో ఉత్తి కాళ్లతో పరిగెట్టడం కాస్త సులభం. చెప్పులు వేసుకుంటే కష్టం. ఇప్పుడా కష్టం లేదు చిన్నాకి. చెప్పులు తెగిపోయి చాలారోజులు అయింది. మళ్లీ కొనలేదు.

సాయంకాలం. చల్లగా హోరుగా గాలి. జన సంచారం పల్చబడతంది. చిన్నా జనానికి దూరంగా నడిచాడు. లేత రెక్కల్లో బలం తెచ్చుకుని బ్యాగ్ సముద్రంలోకి చేతైనంత దూరం విసిరేశాడు.

"నాన్న ఎక్కడా? తనతో చెప్పాలి బ్యాగ్ చినిగి పోయిందని," సముద్రానికేసి గట్టిగా కేకేశాడు. అది ఏదో నీలిగింది.

"చేపలు గుడ్లుపెట్టే కాలం నాన్నని తిరిగి



పంపించకూడదా? చెప్పులు తెగి పోయాయి. బ్యాగ్ చినిగిపోయింది. అంతా నీవల్లే.'' చిన్నాకి దుఃఖం వచ్చింది. 'చిన్న సముద్రం', పెద్ద సముద్రంలోకి దూకినట్లు చిన్నాగాడి కళ్లలోంచి నీళ్లు జలజలా రాలి సముద్రంలో పడ్డాయి.

సముద్రం 'హో' అని దిగులు కేకలు వేసింది. ఒక అల ముందుకి ఉరికి చిన్నాకి దగ్గరగా వచ్చి పాదం తాకింది. చల్లని నీళ్లు. రొవంత ఓదార్పుగా ఉండింది. తల నీళ్లలో లోపలికి పెట్టాడు. కళ్లు భగ్గన్నాయి. ఊపిరి తిరగలేదు. చేపలు ఉన్నదీ లేనిదీ, అవి గుడ్లు పెట్టిందీ లేనిదీ చూడాలని ఇదివరకు అలా లోనికి చూసేవాడు. ఏమీ కనబడేది కాదు. నేను ఇంకా పెద్దోడిని అయితే తెలుస్తది, లేదా బహుశా ఇంకా చాలా లోతుకు వెళ్లాలి అనుకునేవాడు. ముందుకి ఈదుకుంటా వెళ్లాడు. అలలు వెనక్కి 'ఫో' ఫో' అని తోసేస్తున్నాయి. కాసేపు అలలతో పాటుగా పైకీ కిందకీ ఈది అలాగ్గా వెనక్కి వచ్చేశాడు. చూస్తే, బ్యాగ్ కూడా ఒడ్డుకు వచ్చేసింది.

"ఏదీ ఉంచుకోవే నీదగ్గర? మా నాన్నని కూడా ఇలాగే ఒడ్డుకు పంపే యోచ్చుగా,'' చిన్నాకి కోపంగా ఉంది.

చీకటి ముసురుతుంది. ఇంటి దారి పట్టాడు. రోజువారీ వేటవాళ్లు బోటు దిగి పోయారు. కొందరు సముద్రం ఒడ్డున నిలబడి మాట్టాడుకుంటన్నారు.

'చేపలు గుడ్లు ఎప్పుడు పెడతాయి? మా నాన్న ఎప్పుడు వస్తాడు?' అవ్వమ్మ పండగరోజు భజనలు పాడే పెదమల్లన్న చేతిని గుంజి గుంజి అడిగేవాడు. అప్పుడప్పుడూ పండగల్లో మల్లన్న మీదికి అమ్మోరు వొస్తది. అందుకే మల్లన్న ఏ ప్రశ్న అయినా చెప్పగలడని ఊళ్లో పేరు.

"మీ నాయనా? వచ్చేస్తాడులే. ఇంకా రొవన్ని రోజులే,'' మల్లన్న చిన్నా మొహం చూసి నవ్వుతా చెప్పేవాడు. పెద మల్లన్న ఇప్పుడు అక్కడే ఉన్నాడు. కానీ ఈమధ్య వాళ్ల మధ్య మాటల్లేవు. చిన్నా అతన్ని చూసినా కూడా పలకరించడం లేదు. మల్లన్న కూడా చిన్నా కనబడితే జాలిగా చూసి తలొంచుకుని వెళుతున్నాడు.

మర్నాడు పొద్దు బియ్యం గోతంలోనే పుస్తకాలు తీసుకుని బడికెళ్లాడు. ఎవరూ సంచిని పట్టిచ్చుకోలేదు. కానీ చిన్నాకి, అందరూ తన సంచినే చూస్తాన్నారని అనుమానం రోజంతా సలుపుతానే ఉంది. సంచి కుదిరినంతగా మడిచి బల్ల కింద దాచాడు. కానీ పిరుడు పిరుడుకీ మళ్లీ మళ్లీ తీయాల్సి వస్తానే ఉంది.

"మావయ్య దగ్గరికి వెళ్తా రేపు,'' రాత్రి అన్నాల దగ్గర అమ్మకి చెప్పాడు. మామ ఊరు వెళ్లాలని కాదు, బడికి వెళ్లబుద్ది కాలేదు. బడి మాని ఊరకనే ఊరిలో తిరిగితే అమ్మ ఒప్పుకోదు. కుదిరితే మామని అడిగి కొంచం డబ్బులిప్పిచ్చుకుని బ్యాగ్ కొనుక్కో వాల్సిన పని కూడా ఉంది.

తెల్లారి, చీకటిగా ఉండగానే అమ్మ దగ్గర చిల్లర్లు తీసుకున్నాడు. జేబులో పెట్టుకుని బస్సెక్కాడు. మామ ఊరు దగ్గరే. అరగంటలోపే. బస్సు ఆగాక పై మెట్టు మీంచి ఎగిరి కిందికి దూకాడు. రివ్వుమని దూసుకుంటా మామ ఇంటికి పరిగెత్తాడు. చిన్నా వెళ్లేప్పటికి మామ వల సర్దుతున్నాడు. నీళ్ల బాటిల్స్, తినుబండారాలూ మోసుకుని వేటవాళ్లు బోటు దగ్గిరికి నడిచారు. పది మంది ఉన్నారు. మొత్తం మూడు బోట్లు. వేట ఒకటే. చిన్నా వాళ్లని అనుసరించాడు. ఊరకనే నడవకుండా బరువుకి ఒక పక్క చెయ్యి వేశాడు.

"ఏంరో! వల లాగడానికి వొస్తావా?" చిన్న చిన్న చేతులతో సాయం పట్టడం చూసి మామ మురుస్తా అడిగాడు.

"వొస్తా." ఇంతకూ ముందు ఎప్పుడూ చిన్నా బోటుకి వెళ్లలేదు. ఉషారు పడతా వడివడిగా నడస్తా బోటు ఎక్కాడు. ఈత పూర్తిగా రాదు. లోతు తెలీదు. ఐతేనేం? సముద్రం మీదికి వెళ్లడానికి సముద్రం పిల్లోడు ఇవన్నీ లెక్కలేసుకునిపోడు.

మూడు బోట్లూ పక్కపక్కనే ప్రయాణం చేస్తన్నాయి. కొద్దికొద్దిగా సముద్రంలో ముందుకు వెళతంటే చిన్నాకి కడుపులో తెమిలినట్టుగా, పొట్ట గొంతులోకి వొచ్చి నట్టుగా, నీరసంగా అనిపిచ్చింది. చెమటలు పడుతున్నాయి. ఊపిరి వేగం మారింది. మామ చూశాడు. చేతిలో బబుల్‌గం పెట్టి దాన్ని కాసేపు నమిలి తరవాత నిద్రపొమ్మని చెప్పాడు.

నిద్ర లేచేప్పటికి ఎండ నెత్తిమీదికొచ్చే టయం అవుతా ఉంది. ఇప్పుడు వికారం తగ్గింది. కొంచం బానే ఉంది. లేచి చల్లని నీళ్లతో మొహం కడుక్కున్నాడు. రెండు బోట్ల మధ్య వల వేశారు. ఒకోపక్కా నలుగురు చొప్పున వలని పట్టుకుని పైకిలాగి ఉన్నారు. చేతికి అందే ఎత్తులో వల. మామ వలలోంచి చిల్లుల ప్లాస్టిక్ టబ్బులోకి చేపల్ని చేది సరుకు బోటు మీద వేస్తన్నాడు. వలంతా ఖాళీ అయ్యాక, మళ్లీ నీళ్ల లోపలికి వేసి కొన్ని నిమిషాలు ఉంచి పైకి లాగేప్పటికి నిండా సముద్రపు సంపద పోగైంది. చిన్నా అబ్బురంగా కళ్లు పెద్దవి చేశాడు. మామ వలలోంచి మొత్తం సరుకంతా ఖాళీ చేసి విశ్రాంతి కోసం ఆగాడు.

ఇవాళ చేసిన వేటకి మామకి ఎన్ని డబ్బులు వస్తాయో? అందులోంచి తన కోసం కొద్దిగా ఇవ్వమని బోటు దిగినాక అడగాలి.

చిన్నా నిద్రలేచి ఉండటం చూసి ఏమైనా తినమని మామ సైగ చేశాడు. బిస్కెట్లు, అరటి పండ్లు, కొన్ని అప్పచ్చుల పేకెట్లు ఉన్నాయి. నచ్చినవి కొంచం కొంచం తిన్నాడు. ఉప్పునీటి గాలి బుగ్గల్ని తడుముతుంటే గుండెలనిండా పీల్చాడు. ప్రశాంతంగా ఉంది. జేబులో తడుముకున్నాడు. దారం, గేలపు కొక్కెం ఉన్నాయి. ఆరేడు అడుగుల వెదురుకర్ర బోటులో ఓ పక్కనుంటే లాగాడు. పచ్చివెదురుని నరికి నిప్పులో కాల్చి వేడి మీద ఉన్నప్పుడే కాలికింద అదిమిపెట్టి సాపు చేసి తయారు చేసిన కర్ర. కొక్కానికి దారం కట్టి కర్రకి సంధించాడు. చిన్నరొట్టె ముక్క తగిలించి నీళ్లలో వదిలి చూస్తూ కూచున్నాడు.

"బద్రం. మరీ అంచుకు వెళ్లకు," మామ హెచ్చరించాడు.

'సరే' అరగంటలో చిన్నచిన్న చేపలు కొన్ని పట్టాడు. అవన్నీ తనవే. అచ్చంగా తను సముద్రం మధ్యలో పట్టినవి. ఒక కవర్‌లో వేసుకున్నాడు. ఇవి అమ్మితే ఇప్పుడు తన అవసరానికి సరిపడా డబ్బులు వస్తాయా?

వేటగాళ్లు శ్రద్ధగా వేగంగా పనిచేస్తానే ఉన్నారు. వాళ్ల వంక చూశాడు. చిన్నా పట్టిన వాటితో పోలిస్తే వాళ్లు చాలా ఎక్కువెక్కువ చేపలు పట్టారు.

నాన్న కూడా మామలాగా సరుకు తోడేవాడా? లేకపోతే వల లాగేవాడా? ఇప్పుడు ఇక్కడ నాన్న ఉంటే తను పట్టిన చేపలు చూసి గర్వంగా నవ్వేవాడా? ఏదేదో ఆలోచించుకున్నాడు.

ఒక్కసారిగా కర్ర వొంగింది. బరువు పెరిగింది. నిటారుగా కూచున్నాడు. కర్రని గట్టిగా రెండు చేతులతో పట్టుకున్నాడు. పైకి విసురుగా లాగాడు. రాలేదు. ఇంకా ఇంకా కిందికి గుంజుతుంది. బోటు బల్లమీద బలంగా కాళ్లు అదిమి పెట్టి కర్రని దగ్గరికి లాక్కుంటా నీళ్లలోకి చూశాడు. పెద్ద కోనం చేప. పదికేజీల బరువుంటది. అమ్మితే బ్యాగేం కర్మ, చెప్పులు, కొత్త చొక్కా, నిక్కరు కూడా కొనుక్కోవచ్చు.

చేప గాలానికి చిక్కి గింజుకుంటంది. దానిని చూడాలని ఆత్రుతతో చిన్నా ఇంకా కొంచం ముందుకి జరిగాడు. అది నీళ్లలోంచి పైకి దూకి మళ్లీ టపామని నీళ్లలో పడింది. దాని ప్రాణ భయం బోటుని

ఊపేసింది. చిన్నా శక్తికి, అది అతనికి అలివి గానంత పెద్దది. పని చేస్తానే పిల్లాడిని గెవనంలో ఉంచుకున్న మామ బిత్తరగా చూసి గబాగబా సాయం వొచ్చాడు. బరువుకి పిల్లాడు సముద్రంలో పడిపోతాడేమో అని అదిరిపాటు ఒకవేపు, విలువైన పెద్ద చేప దొరుకు తుందని సంతోషం ఒకవేపు. పిల్లాడి భుజాలు ఒక చేత్తో పట్టుకుని ఇంకో చేత్తో గేలం కర్ర దొరకబుచ్చు కున్నాడు. బలమైన కండలు, గట్టి పట్టు, దృఢమైన గేలపు దారం. చేపకి ఓటమి తప్పే అవకాశం లేదు. మళ్లీ అది గాలిలోకి ఎగిరింది. చిన్నా దాని వొంకే చూస్తన్నాడు. దాని అణువణువునూ చూపుతో తడిమాడు. మిలమిలా మెరుస్తున్న చేప. కడలి పెంచి పోషించిన పొగరు బోతు చేప. ఇప్పటివరకూ వలగానీ, గాలంగానీ తగలకుండా స్వేచ్ఛగా బతికిన చేప.

చిన్నా అటూ ఇటూ గాలించాడు. ఓపక్క రంపపు పళ్ల చాకు కనబడింది. దానితో చప్పున గేలం దారం కత్తిరించేశాడు. మామ తెల్లబోయాడు. నీళ్లలో పడిన చేప గబగబా బోటుకి దూరంగా ఈదుతా పోయింది.

“గాలం ఎందుకు తెగగొట్టావురా?'' మామ విసుగ్గా గద్దించాడు.

“దాని పొట్ట లావుగా ఉంది, లోపల గుడ్లు న్నాయి. దాన్ని చంపేస్తే గుడ్లు కూడా చచ్చిపోతాయి. అప్పుడు చేపలు గుడ్లు పెట్టే కాలం ఇంక రానే రాదు. గుడ్లు పెట్టే కాలం వొస్తేనే నాన్నలు సముద్రం వొదిలి ఇంటికి వచ్చేది. బ్యాగ్ లేపోయినా పర్లేదు. గోతం సంచే పట్టుకెళ్తాను,'' మామకి పిల్లోడు మాట్టాడేది ఒక్క ముక్కా అర్థం కాలేదు.

పల్చగా మేఘాలు కమ్మాయి. వర్షం మొదలైంది. సముద్రమే మేఘమై చిన్నాగాడిని ప్రేమగా తడిమి తడిపేస్తుంటే జాలర్లు బోట్లు వెనక్కి తిప్పించి ఒడ్డు దారి పట్టించారు.

‘మనిద్దరం ఎప్పటికీ జతగా ఉందాం,’ అంటూ సముద్రం అలలుగా చిన్నాని తాకాలని ఆత్రంగా పైకి లేచింది.



CURIE LEARNING
*learning with the leader ...*

# WE ARE LOOKING for FRANCHISEE PARTNERS



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

## OTHER LOCATIONS

| | |
|---|---|
| Gainesville - VA | gainesville.va@curielearning.com |
| Ellicott City - MD | ellicottcity.md@curielearning.com |
| German Town - MD | germantown.md@curielearning.com |
| Edison - NJ | edison.nj@curielearning.com |
| Exton - PA | exton.pa@curielearning.com |
| Cumming - GA | curie.atlanta@gmail.com |
| Frisco - TX | frisco.tx@curielearning.com |
| Troy - MI | troy.mi@curielearning.com |
| Plymouth - MN | plymouth.mn@curielearning.com |
| Richmond - VA | richmond.va@curielearning.com |
| Apex - NC | apexcurie@gmail.com |
| Sunnyvale - CA | sunnyvale.ca@curielearning.com |

To know more about franchisee opportunity write to :

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**

# కొసరి పాటల కొసరాజు



***కొసరాజు పేరు వినగానే రైతుజీవితదర్పణాలవంటి గేయాలు, తాత్వికగీతాలు, అజరామర హాస్యగీతాలు, ఇంకా వందలాది పల్లెటూరిపాటలు, జానపదగీతాలు, ప్రబోధగీతాలు సినీ సంగీత ప్రియులకు జ్ఞాపకానికి వస్తాయి.***

***కొసరాజు రాఘవయ్య గారిని తొలుత సినీరంగానికి తన 'రైతుబిడ్డ ' సినిమా ద్వారా పరిచయం చేసినవారు గూడవల్లి రామబ్రహ్మంగారు. మలిప్రవేశం, చాలా కాలానికి 'పెద్దమనుషులు ' సినిమాతో గానీ జరగలేదు.'పెద్ద మనుషులు', ఆ తర్వాత 'రాజూ పేద' పాటల విజయం, 'రోజులు మారాయి' సినిమాకు దారి తీసాయి. 'రోజులు మారాయి' అఖండ విజయంతో కొసరాజు సినీరంగంలో స్థిరపడ్డారు.***

***మరో మూడు దశాబ్దాలపాటు, అంటే జీవించి వున్నంతకాలం ఆయన పాటలు వ్రాసినా ప్రథమార్ధంలో ప్రధానంగా 1970 ప్రాంతాలవరకూ వచ్చిన కొసరాజు పాటలకు ఉన్న విస్తృతి, వైవిధ్యం, నైగనిగ్యం ఆయనను 'జానపద కవిసార్వభౌమ' బిరుదానికి అర్హుణ్ణి చేశాయి. ఆ పాటలలో మరికొన్నింటిని ఈ వ్యాసంలో చూద్దాం.***

## ◆లవకుశ ◆రక్తసంబంధం ◆బందిపోటు ◆నర్తనశాల

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు పట్టుగొమ్మల్లాంటి పురాణేతిహాసాలను చలనచిత్ర మాధ్యమంలో నవరసభరితంగా సృష్టించడంలో తెలుగువారిని మించిన రూపశిల్పులు లేరు. అలనాటి ఆంధ్ర కళాకారుల వైదుషీవైజయంతికి శేఖరీభూతమైన చలనచిత్రం 'లలితాశివజ్యోతి' వారి లవకుశ (1963).

ఆబాలగోపాలాన్ని అలరించి, కనకవర్షం కురిపించిన ఈ సినిమా సృష్టించిన చరిత్రలో, సగ భాగం కేవలం సంగీతానికి చెందుతుంది అంటే అతి శయోక్తి కాదు. ఉత్తమమైన కళాసృష్టి చేసే సమయంలో ఒక కళాకారుడు అతీంద్రియశక్తితో పనిచేస్తాడని ఒకసారి కృష్ణశాస్త్రి వ్రాశారు. ఈ సినిమాకు పద్మశ్రీ ఘంటసాల



వేంకటేశ్వరరావు సమకూర్చిన సంగీతం, ఆయన జీవితంలోనే అత్యంత ఉత్కృష్టమైనది. లెక్కకు 38 పాటలు, పద్యాలు ఉన్న ఈ సినిమాకు పని చేయడం ఆయనకు లభించిన ఒక అద్భుతమైన అవకాశం. ఒక అరడజను సినిమాలకు సరిపోయినంత పని ఈ ఒక్క సినిమాకు ఆయన చేశారు. ఇన్ని పాటలు, పద్యాలు అన్నీ అపూర్వంగా విజయవంతమై జనబాహుళ్యం హృదయాలలోనూ నాలుకలమీదా నాట్యమాడడం బహుశా ప్రపంచ చలనచిత్రచరిత్రలోనే అరుదైన విషయం.

వీటికి సదాశివబ్రహ్మం, సముద్రాల, కొసరాజు (మూడు పాటలు) ఎనలేని సాహితీ శోభను సమకూర్చారు.

లవకుశ పాటలు స్మరించుకుంటూ వాటిలో ఏ మూడు పాటలు కొసరాజు వ్రాసి ఉంటారా అని ప్రశ్న వేసుకుంటే స్థూలదృష్టికి కనపడే పాటలు- చాకిరేవు పాట 'వెయ్యర దెబ్బ', అలాగే 'వల్లనోరి మామా నీ పిల్లను', హాస్యగీతం 'ఎందుకే నామీద కోపం'- ఇవి అయ్యుండొచ్చు అనిపిస్తాయి. కానీ ఇలా అనుకుంటే తప్పులో కాలేసినట్టే. ఈ మూడూ వ్రాసినది సదాశివ బ్రహ్మం.

శ్రీరామపట్టాభిషేకం సందర్భంలోని 'రామన్న రాముడు' పాట, సీతాపరిత్యాగం సమయంలోనే 'ఏ నిమిషానికి', అశ్వమేధ సందర్భంలోని 'అశ్వమేధ యాగానికి జయము' ఇవి మూడూ కొసరాజు వ్రాసిన పాటలు. మూడూ కీలకమైన సన్నివేశాల్లో వచ్చేవే, కథను ముందుకు నడిపించేవే.

రొటీన్‌గా హాస్యం, జానపదం కాకుండా కొసరాజుతో భిన్నమైన సన్నివేశాలకు పాటలు వ్రాయించుకున్నవారు దర్శకుడు సి. పుల్లయ్య, నిర్మాత శంకరరెడ్డి.

అనాదిగా భారతీయులు కలలుగనే రామరాజ్యాన్ని వర్ణించే 'రామన్న రాముడు కోదండరాముడు' పాట మంచి హుషారైన నృత్యగీతం.

అయోధ్యవాసులకు సీతారాముల పట్ల ఉన్న ఆప్యాయతను చూపించే పల్లవి సహజ సుందరమైనది. సామాన్యపౌరులకు ఉండే అతి సహజమైన కోరికలు- సకాలవర్షాలు, కళకళలాడే ఇల్లువాకిలీ పిల్లాజెల్లా, దొంగలభయం లేకపోవడం, ధర్మం తప్పని వాడు తండ్రిలాంటి వాడు అయిన రాజు- ఇవన్నీ సరళమైన భాషలో చిత్రించారు కొసరాజు.



రామన్న రాముడూ కోదండరాముడు
శ్రీరామచంద్రుడూ వచ్చాడురా
సీతమ్మతల్లితో వచ్చాడురా ॥రామన్న॥

నెల మూడువానలూ కురిసేనురా
బంగారుపంటలు పండేనురా
కష్టజీవుల వెతలూ తీరేనురా
బీదాసాదా బ్రతుకు మారేనురా ॥రామన్న॥

రామయ్యవంటి కొడుకు రావాలనే
సీతమ్మవంటి బిడ్డ కావాలనే
ఇల్లువాకిలి పరువు నిలపాలనే
చల్లంగ నూరేళ్లు వెలగాలనే ॥రామన్న॥

పేదతనము భూమిమీద ఉండబోదురా
ఖేదాల కికమీద తావులేదురా
దొంగతోడుబోతు బాధ తొలగిపోవురా
రామరాజ్యమాయె మనకు లోటురాదురా ॥రామన్న॥

న్యాయమ్ము పాలించి నడుపువాడురా
ధర్మమ్ము గిరిగీసి నిలుపుతాడురా
మునులందరిని గాచు మొనగాడురా
ముందుగా చెయ్యెత్తి మొక్కుదామురా ॥రామన్న॥

అశ్వమేధ యాగానికి
జయము జయము జయము
రామయ్యతండ్రి రాజ్యానికి
శుభము శుభము శుభము

మధురమైన సమయమిదీ
మరపురాని సమయమిదీ
మనోవాంఛలన్నీ దీర్చు
బలే మంచి సమయమిదీ ॥అశ్వ॥

సర్వేజనాస్సుఖినో భవంతు!

ప్రజాక్షేమమునకు క్రతువు జరుగుచున్నదీ
హరి ఓం...
సర్వపాపములు నేటితో సమయుచున్నవీ
హరి ఓం...
దిక్పాలకులారా ఓ దేవదేవులారా
దివ్యమైన మీ వాక్కుల దీవించండీ ॥అశ్వ॥

పాడిపంటలతో దేశం వర్ధిల్లాలీ
సౌభాగ్యంతో జ్రలంతా తులతూగాలీ
రఘువంశము కీర్తి దిశల రాణకెక్కాలీ
రాజలోకమెల్ల తలలు వంచి మ్రొక్కాలీ ॥అశ్వ॥

మంగళమగు మంగలమగు మహాయోధులారా
విబుని ఋణము దీర్చుకోండి వీరపుత్రులారా
అవమానం రాకుండా అపజయమ్ము లేకుండా
విజయమైన మరణమైన వెనుదీయక గెల్చిరండి ॥అశ్వ॥

అశ్వమునకు వెన్నుగాచి తిరుగుచుందుము
హరిహరాదు లడ్డమైన లెక్కచెయ్యము
మిన్నువిరిగి పైబడినా మేరువు తలక్రిందైనా
ధైర్యము విడనాడము శౌర్యము గోల్పోవము ॥అశ్వ॥

## 2

'అశ్వమేధ యాగానికి జయము జయము జయము' యాగాశ్వం బయలుదేరినప్పుడు అయోధ్య వాసులు సాగనంపడం, శత్రుఘ్నుడు, సైన్యం వెంట వెళ్లడం, వశిష్ఠుడు మంగళాశాసనాలు పలకటం మొదలైన విషయాలతో కూడిన గీతం.



ఇటువంటి మెడ్లీ రకం పాటలు కొసరాజు బాగానే వ్రాశారు. 'హరిశ్చంద్ర' సినిమాలోని 'అయోధ్యా రాజ్యమురా మనదీ', 'రంగులరాట్నం' సినిమాలోని ఎన్నికల పాట ఇటువంటివే.

## 3

సీతమ్మను అడవిలో దింపటానికి లక్ష్మణుడు రథంలో తీసుకువెళ్లే సందర్భంలోని అన్యాయాన్ని, వైపరీత్యాన్ని, విషాదాన్ని వర్ణించే నేపథ్యగీతం 'ఏ నిమిషానికి ఏమి జరుగునో ఎవరూహించెదరు' ఈ సినిమా చూసినవారు ఎవరూ మరిచిపోలేరు.

గిలిగింతలు పెట్టే హాస్యానికి పెట్టింది పేరయిన కొసరాజు, గుండెలు పిండేసే శోకాన్ని సమర్థవంతంగా వ్రాయటం ఇందులోని ఒక విశేషం.

సారళ్యం, మాధుర్యం తగ్గకుండా మార్గ కవితా పద్ధతిలో సాగే అయిదు చరణాల ఈ గీతం అప్పుడే అయిపోయిందా అనిపించేలా రూపొందటం కొసరాజు కలం, ఘంటసాల స్వరం చేసే మాయాజాలం.

తీవ్రమైన విషాదాన్ని శ్రోతల హృదయాలకు చేరేలా పాడటంలో ఘంటసాలకు సాటిరాగల గాయకుడు సినీజగత్తులో రఫీ ఒక్కడే కనపడతాడు. ఈ గీతంలో ఆయన కంఠం నుంచి దూసుకొచ్చే కొసరాజు వ్రాసిన ప్రశ్నలు- 'సాధ్వుల కెపుడూ వెతలేనా- తీరని దుఃఖపు కథలేనా', 'అల్పుని మాటయే జనవాక్య

ఏ నిమిషానికి ఏమి జరుగునో
ఎవరూహించెదరూ
విధివిధానమును తప్పించుటకై
ఎవరు సాహసించెదరూ ॥ఏ నిమి॥

కంచెయె నిజముగ చేను మేసినా
కాదను వారెవరూ
రాజే యిది శాసనమని పల్కిన
ప్రతిఘటించువారెవరూ ॥ఏ నిమి॥

కరుణామయులిది కాదనలేరా
కఠిన కార్యమనబోరా
సాధ్వులకెపుడూ వెతలేనా
తీరని దుఃఖపు కథలేనా ॥ఏ నిమి॥

ఇనకులమున జనియించిన నృపతులు
యీ దారుణము సహించెదరా
వినువీధిని శ్రేణులుగా నిలిచీ
విడ్డూరముగా చూచెదరా ॥ఏ నిమి॥

ఎండకన్ను ఎరుగని యిల్లాలికి
ఎందుకో యీ వనవాసాలూ
తరచి చూచినా బోధపడవులే
దైవ చిద్విలాసాలూ ॥ఏ నిమి॥

అగ్నిపరీక్షకె నిల్చిన సాధ్విని
అనుమానించుట న్యాయమా
అల్పుని మాటయె జనవాక్యమ్మని
అనుసరించుటే ధర్మమా ॥ఏ నిమి॥





కలవారి స్వార్థం నిరుపేద దుఃఖం
యేనాటికైనా మారేనా

కఠినాత్ముచెంతా కష్టాలపాలై
బ్రతుకంత కుమిలిపోవలెనా ॥కలవారి॥

వరహాలతల్లీ నా చిట్టితల్లీ
దరిద్రోచకే కృంగిచావలెనా ॥కలవారి॥

నినుచూడలేక గతిగానరాక
ఊరిలోన చిలకల్లె తపియింతునా ॥నిను చూడలేక॥

వెతదీర్చి నిన్ను విడిపించు నేను
చెరసాలలోన చింతింతునా ॥వెత॥

కలవారి స్వార్థం నిరుపేద దుఃఖం
ఏనాటికైనా మారేనా...

మ్మని అనుసరించుటే ధర్మమా' నిలదీసి ఆలోచింప జేస్తాయి.

'ఏ నిమిషానికి ఏమి జరుగునో ఎవరూహించెదరూ' అన్న పల్లవి అందరికీ అనుభవంలోని విషయమే. కొసరాజు సినిమాల్లో స్థిరపడటం ఎంత అనూహ్యంగా జరిగిందో మొదటి వ్యాసంలో చూశాం. ఆయన స్వీయ అనుభవాల నుంచే ఈ పల్లవి వచ్చి ఉండాలి.

ప్రసిద్ధమైన కొసరాజు గీతాల్లో ఇటువంటి హృదయవిదారకమైన గీతాలు ఎక్కువ కనబడవు. మంచి మనసుకు మంచి రోజులు (1958) సినిమాలోని 'కలవారి స్వార్థం నిరుపేద దుఃఖం' ఈ కోవలోని మరో చెప్పుకోదగ్గ కొసరాజు గీతం. ఇందులో సాహిత్యం

ఓ అంటే తెలియని దేవయ్యా
సరసాలు నీకేల పో పోవయ్యా
సరసత్వ మెరుగని వారి సన్నిధిని
సంగీత నాట్య, ప్రదర్శనలేల
చెవిటి వానికడ శంఖూదిన యటులే
అంధున కద్దము చూపిన యటులే
వృధా, వృధా, వృధా
తెలిసిన వానివలె తల యూపేవు బలే
ముసలి తాతయ్యా, బడాయి ఏలనయ్యా
జలపాలేలర చాలు చాలు పో పోరా ॥ఓ అంటే॥

రామ లక్ష్మణులను సామాన్యులని ఎంచి
వంచింప జని భంగపడదే శూర్పణఖ
ఓహో- ముప్పనాతీ
ఆంజనేయుని కోతియని ధిక్కృతి యొనర్చి
లంఖిణి కూలదే లంకలోనా-
వేషము చూచుకొని గుణము పోల్చలేని
మనలో తిరుగుచునే మనకు తెలియకనే
సయము జూచీ, వేశేరు నామం
నామం - శ్రీరామ నామం
ఆటంటే తెలియని ఓ వయ్యారీ
మద్దెల ఓడందువులే మిటారి
ఆ అలాగా ఊ

కూడా చాలా బాగుంటుంది. అది కూడా ఘంటసాల స్వరపరచి సుశీలతో కలిసి పాడారు. ఆ పాట సాహిత్యం కూడా పొందుపరుస్తున్నాను చూడండి.

## 4

లవకుశ విడుదలైన 1963 సంవత్సరంలోనే వచ్చిన జనరంజకమైన విఠలాచార్య మార్క్ జానపద చిత్రం రాజలక్ష్మి ప్రొడక్షన్స్ వారి బందిపోటు. సినారే, ఆరుద్ర సూపర్‌హిట్ పాటలు అందించిన ఈ సినిమాలో కొసరాజు ఒక పాట 'ఓ అంటే తెలియని ఓ దేవయ్య' వ్రాశారు.

బందిపోటు సినిమా నిర్మాతలు సుందర్‌లాల్ నహతా, డూండీ. ఇంతకుముందు మనం చూసిన



శభాష్ రాముడు, జయం మనదే, మంచి మనసుకు మంచి రోజులు' సినిమాలు కూడా వీరివే. ఈ సినిమాలకు కొసరాజు వ్రాసిన పాటల గురించి చెప్పుకున్నప్పుడు జయం మనదే ఎలా రాబిన్ హుడ్ గాథల ఆధారంగా వచ్చిందో చూశాం. బందిపోటు సినిమా మరో ఏడేళ్ల తర్వాత ఇంచుమించు జయం మనదే కథతో తీసిన రీమేక్ అనుకోవచ్చు.

ఈ పాట గురించి చెప్పుకోవాల్సి వస్తే- కొసరాజు అనేక నృత్యగీతాలు వ్రాసినా అవి ఎక్కువ జానపద శైలిలో సాగినవి. ఈ పాట ఖవాలీ సంప్రదాయానికి దగ్గరగా సాకీలతో చరణాలతో సాగుతుంది. రాజనర్తకి దగ్గర కథానాయకుడు, అతని అనుచరుడు మారు వేషాల్లో పాడే పాట. ఇందులో కూడా చెవిటివాడికి శంఖం అంధుడికి అద్దం వంటి తెలుగు సామెతలను, రామాయణ ప్రస్తావననూ తీసుకొచ్చి మంచి తెలుగు పాటగా చేశారు కొసరాజు.

సుందర్‌లాల్ నహతా, డూండీ, ఘంటసాల, కొసరాజు బృందం నుంచి వచ్చిన మరో మంచి పాట, రక్తసంబంధం (1962) సినిమాలోని 'మంచి రోజు వస్తుంది' ఈ సందర్భంగా ప్రస్తావించాలి. ఆసక్తి ఉన్నవారు ఈ పాట వింటూ జయం మనదే లోని 'వస్తుందోయ్ వస్తుంది', శభాష్ రాముడు సినిమాలోని 'జయమ్ము నిశ్చయమ్మురా' జ్ఞాపకం చేసుకోవచ్చు.

## 5

లవకుశ, బందిపోటు సినిమాల తర్వాత అదే సంవత్సరం (1963) మరో పౌరాణిక చిత్రరాజం 'రాజ్యం పిక్చర్స్'వారి నర్తనశాల విడుదలైంది. ఈ



మంచిరోజు వస్తుందీ
మాకు బ్రతుకునిస్తుందీ
పదిమందిని పోషించే
దశ వస్తుందీ...
బ్రతుకుబాటలో
వెన్నెల కాయకపోదూ
మధురమైన మా కోరిక తీరకపోదూ

ఐశ్వర్యము చిగురింప - ఆనందము పులకింప
సౌఖ్యముగా జీవితమూ సాగకపోదూ
చిన్న చిన్న పరిశ్రమల స్థాపించెదమూ
ఒకరికొకరు దీసిపోక - ఉత్సాహం జారనీక
దీక్షగ నవభారతమును సృష్టించెదము
స్వార్థబుద్ధి గలవారికి - అభివృద్ధే వండదూ
మంచి మనసు గలవారికి - వంచన లేదూ -
ఓటమి రాదూ!

సినిమా రచన దాదాపు యావత్తు సముద్రాల రాఘవాచార్యులవారు నిర్వహించగా, శ్రీశ్రీ, కొసరాజు ఒక్కొక్క పాట వ్రాశారు.

కొసరాజు వ్రాసిన పాట ఉత్తర, ఆమె చెలికత్తెలు పాడుకునే ఆటపాటల గీతం- 'సరసాలు ఉలికింప మురిపాలు పులకింప.'

ఎవరు వ్రాశారో తెలియకపోతే ఈ పాట ఏ శ్రీశ్రీయో, ఆరుద్రో, సినారెనో వ్రాశారని పొరబడే అవకాశం ఉంది. చక్కని భావ కవితా పలుకుబడితో,



సరసాలు ఉలికింప మురిపాలు పులకింప
సయ్యాట లాడేములే ఓ వయ్యారి మొగ్గ
సయ్యాట లాడేములే

చల్లని గాలిలో జాజులు పూచెనే
మనసూ పొంగిపోయి మల్లియ నవ్వెనే
రావే చెలీ! నవ్వరాదే చెలీ! రాకపోతే వెలీ!

వగలింక చాలించవే ఓ వయ్యారి మొగ్గ
నగుమోము చూపించవే ॥సరసాలు॥

ఊగే కెరటాలు ఊయెల లాయెనే
తీయని ఊహలు పరుగులు తీయునే
ఏమే చెలీ నమ్మవేమే చెలీ ఏలనే ఈ చలీ

అవి మంచి శకునలులే ఓ వయ్యారి మొగ్గ
అనుకున్న పెళ్లౌనులే

అందమైన పదాలతో ఈ పాట వ్రాశారు కొసరాజు.

ఉలికించే సరసాలు, పులకించే మురిపాలు, పూచే జాజులు, నవ్వే మల్లియలు, ఊగే కెరటాలు, పరుగులు తీసే ఊహలు, వగలు పోయే వయారులు- ఈ వర్ణనలు వ్యక్తీకరణ మిగతా కవులలో ఎక్కువగా కని పిస్తాయి. ముందు వ్యాసాల్లో చెప్పుకున్నట్టు ఇటువంటి పాటలు కొసరాజుకు అరుదుగా లభించేవి.

అందమైన ఈ సాహిత్యానికి సుసర్ల దక్షిణా మూర్తి అంతే అందంగా స్వరాలంకరణ చేసి సుశీల బృందంతో పాడించారు.

# కొత్త మందు

డా॥ చిత్తర్వు మధు



"సృష్టిలో తీయనిది స్నేహమేనోయి..." తీయగా పాడుతోంది హసిత.

"స్నేహం కంటే తీయనిది ప్రేమ... అదీ నీకు నాకు మధ్య..." అన్నాను నేను. ఘాట్ రోడ్‌లో వేగంగా పోవడం కష్టం. చుట్టూ ఎత్తైన కొండలు. కొండలమీద దట్టంగా చెట్లు. రోడ్డు పాములా మెలికలు తిరిగి కొండను చుట్టుకుపోతోంది. ఇన్నోవా కారుని ఆ పెద్ద మెలికల్లో లాఘవంగా తిప్పుకుంటూ, పాటలు పాడు కుంటూ ప్రయాణిస్తున్నాం ఇద్దరం.

"ప్రేమకంటే మించినది, స్నేహం కంటే మించి నది ఇంకేదో వుందట! ఈ మధ్యన ఓ రచయిత్రి అంటోంది!" అన్నాను.

"ఏమిటది?"

"చెప్పలేదు. మీరే వూహించుకోండి అంది. ఏదయి వుంటుంది?"

"డబ్బేమో....?"

షాక్ తిన్నాను. "నిజంగా...? నేను 'త్యాగం' అను కున్నాను!"

"డబ్బుతో ప్రేమని కొనవచ్చనుకుంటా!" అంది హసిత.

ఆడవాళ్లు ఎంత సినికల్‌గా ఆలోచించగలరు!

"స్నేహం తీయనిది కాబట్టే ఇప్పుడు ఈ వానలో మబ్బుల మధ్య ఘాట్ రోడ్లో కొండల మధ్య లోయలోని మారుమూల పల్లెటూరికి వెళుతున్నాం," అన్నాను.

"అరకు వెళ్లే దారిలో అనంతగిరి తర్వాత ఒక పక్క దారి పడితే కొండకిందకి ఇరవై కిలోమీటర్లు దిగితే వస్తుంది ఈ వూరు. పేరు భీంపల్లి. ఇక్కడే నా రిసెర్చి సెంటర్. నువు హసితా తప్పక రావాలి! వచ్చి తీరాల్సిందే!"

బాల్యమిత్రుడూ, మెడికల్ కాలేజీ రోజుల నుంచి ఇప్పటికీ నాతో 'కాంటాక్ట్'లో వున్నవాడు డాక్టర్ రంగ నాథం.

ఈ రంగనాథం చాలా బ్రిలియంట్‌గా వుండే వాడు. ఆరోజుల్లో కాలేజీలో ఫిజియాలజీ, ఫార్మకాలజీ, ఎనాటమీలలో గోల్డ్ మెడలిస్ట్.

నాలాంటి మామూలు తెలివితేటలు గలవాళ్లం కొందరం ఎలాగో మెడిసిన్ పాసయి కాకినాడ దగ్గర చిన్న వూళ్లోనో, ఇతర పట్టణాల్లోనో ప్రాక్టీస్ పెట్టుకుని సెటిలయితే అతను మాత్రం ఫార్మకాలజీలో ఎం.డి చేసి అమెరికా 'వలస' వెళ్లిపోయాడు. అమెరికా వెళ్లిన వాళ్లు తిరిగిరారంటారు కదా, వీడు తిరిగి వచ్చాడు. వచ్చినా ఏదో సిటీలో వుండక ఈ మారుమూల ఏజెన్సీ గ్రామంలో స్థిరపడ్డాడు.

"రిసెర్చి! రిసెర్చి అంటే ప్రాణంరా నాకు అనురాగ్"

వీడికి అమెరికాలో సంపాదించిన డాలర్లు చాలానే వున్నాయనుకుంటాను.

ఫార్మకాలజీ అంటే మందుల శాస్త్రం. ఇది చదివిన వాళ్లు మెడికల్ ప్రాక్టీస్ చేయరు. మెడికల్ కాలేజీ లలో బోధనావృత్తిలో చేరుతారు. లేదా మందులు తయారుచేసే కంపెనీల్లో చేరి మందుల తయారీలో పరీక్షలు చేయడంలో పనిచేస్తారు. మంచి జీతాలే వస్తాయి. కాని పేషంటుకి చికిత్స చేసే పనిలో వుండరు.

రంగనాథం ఒక ఎక్సెంట్రిక్ (వింతమనిషి) అని నాకు తెలుసు. అయినా, ఎంత ఫ్రెండయినా కొన్ని వ్యక్తిగత విషయాలు అడగను. అమెరికాలో కొన్నాళ్లు మంచి వుద్యోగాలు చేసి, పెళ్లి చేసుకొని తర్వాత భార్యతో విడిపోయినట్లు మాత్రం తెలుసు.

"ఎందుకురా ఇంకా నీకు రిసెర్చి?" అంటే ఒకటే సమాధానం.

"డబ్బు. డబ్బురా! ఒక్క మాలిక్యూల్ (మందు) కొత్తది కనిపెడితే చాలు మిలియన్స్ మిలియన్స్ సంపాదించచ్చు. కొత్త మందు కనిపెడతా! నా పేరు శాశ్వతం కావాలి. కావల్సినంత డబ్బు ఆ మందు పేటెంట్ హక్కులు ద్వారా రావాలి! హ్హా!హ్హా!హ్హా!". ఇదే వరస ఛాటింగ్‌లో... ఫోనులోనూ.

అతనితో ఇంటర్నెట్, లేక ఫోన్‌లోనే సంభాషణ. ఇరవై ఏళ్లుగా చూడనే లేదు, వీడియో ఛాట్‌లో తప్ప.

ఇప్పుడు హసిత, నా డాక్టరు భార్య కూడా అంటోంది. ప్రేమని మించింది డబ్బే... డబ్బేనట!.

నాకయితే వైద్యం చదివింది మనుషుల బాధలు తీర్చడానికి, మందులు కనిపెట్టేది జబ్బులు తగ్గించ

డానికి అనే అనిపిస్తుంది. ఉచితంగా వైద్యం చేయాలి అని పిచ్చి ఆదర్శాలు కూడా పెట్టుకున్న పాతకాలం మనిషినేమో నేను. అందుకనే కాకినాడ దగ్గర చిన్న టౌన్లో జనరల్ ప్రాక్టీషనర్‌గా మిగిలిపోయానేమో. అంత సంపాదించాం ఇంత సంపాదించాం అమెరికాలో అని వచ్చీపోయే స్నేహితులని చూడటం, కలవడం తప్ప డాలర్లు కొనే వైభోగాలు తెలియదు. నా జీవితం ఒకే సరళరేఖలో గడిచిపోయింది. మా ఇద్దరి బుద్ధులు సమాంతరరేఖలయినా ఇంతవరకూ హసిత నాతోనే ఉంది. తనకి డబ్బు కొనిచ్చే సుఖాల మీద ఇంత గ్లామర్ వుందని ఇప్పటిదాకా తెలియదు నాకు!

కారు మలుపులు తిరిగి 'అనంతగిరి' అన్న బోర్డు దగ్గర ఆగింది. ఇక్కడి నుంచి పక్కదారి, లోయలోకి. “భీంపల్లి ఇరవై కిలోమీటర్లు డౌన్‌లో వుంటుంది. చీకటి పడకుండా రా!” రంగనాథం క్లియర్‌గా ఆదేశించాడు.

“నిన్ను చూడాలి. నువ్వూ హసిత భీంపల్లి రండి! నా రిసెర్చి ఇక్కడే జరిగింది. ఇప్పుడు సక్సెస్ అయింది. నీకు చూపించాలి తప్పకరారా! ఇన్నేళ్ల తర్వాత నిన్ను చూడాలని, మాట్లాడాలని వుంది.”

“ఒరేయ్! ప్రాక్టీసు పోతుందిరా, నువ్వే రాకూడదా!”

“నో! మూర్ఖుడా! ప్రపంచం విస్తుబోయే ఒక పరిశోధన చేసి మందు కనుక్కుని, ఆ విషయం ముందు నీకే చూపిస్తానంటే వద్దంటావేమిరా? ఇది బిలియన్ డాలర్ల ప్రాజెక్ట్, ఈ రిసెర్చి మందుతో ప్రపంచం మారిపోతుంది. నువ్వు నా ప్రాణ స్నేహితుడివి. ఆ పిచ్చి వూళ్లో చిల్లర ప్రాక్టీస్ చేసే అవసరం ఇకలేదు నీకు. నాకు ఎవరూ లేరు! మీరిద్దరినీ పార్టనర్స్‌గా చేసుకుంటాను. అహ్హహ్హా!!”

వాడి నవ్వు వింతగా వుంది. “ప్రపంచాన్ని, ప్రపంచ ఔషధరంగాన్ని జయించాను రా, నేనే.”

ఇది నా ఆతృతని పెంచింది!.

“సరే! వస్తా! అయినా ఆ ఏజన్సీలో ఏముందిరా? చుట్టూ కోయవాళ్లు, చెట్లూ, మలేరియా దోమలూ తప్ప! కాని వొస్తాం!”

అలా, నేను హసితా బయలుదేరాం. కారుని మెలికలు మెలికలు తిప్పుతూ రోడ్డు మీద దింపాను లోయలోకి. చుట్టూ చీకటి అలుముకుంది. తెల్లటి మంచుతెరలు, నల్లటి చీకటి కలిసి చుట్టూ ఏమీ కనబడకుండా... చుట్టూ కొండలు కూడా నల్లటి రంగులో కలిసిపోయాయి.

కారు ఆపుకుంటూ, దారిన నిలబడిన ఒక మనిషిని “డాక్టర్ రంగనాథం ఆసుపత్రి ఎక్కడ బాబు?”

వాడు నల్లటి నీడలా, పొడుగ్గా ఎర్రటి అంగీ తెల్లటి పంచె గోచి పోసి కట్టుకొని, తల మీద జుట్టు ముడితో వున్న కోయ వ్యక్తి.

వాడు నాకేసి చూసినప్పుడు వాడి ముఖములో ఒక తీవ్రత, కళ్లల్లో జంతువు క్రూరత్వం కనిపించాయి నాకు. లేక అనిపించిందా!

“రం...గ...నా...థం... డాక్టరా... తిన్నగా పో! ఎదురుగా ఆసుపత్రి పెద్దది బోర్డు కనిపిస్తాది!”

వాడికి ఎంతుకంత కోపం? అనుకుంటూ కారు పోనిచ్చాను.

అమెరికాలో సంపాదించిన డబ్బంతా పెట్టి కట్టినట్లున్నాడు, 'మన్యం రిసెర్చి సెంటర్. డైరెక్టర్ డా. పి. రంగనాథం, F.R.C.P. ' అన్న బోర్డుతో చాలా పెద్ద, రెండంతస్తుల భవనం చూడగానే అనిపించింది.

నన్ను చూస్తూనే కావలించుకున్నాడు, “అనురాగ్, ఎన్నాళ్లయిందిరా నిన్ను చూసి!” అంటూ.

పొడుగ్గా బలిష్టంగా సూట్‌లో వున్నాడు. నెరిసిన జుట్టు జులపాలు తిరిగింది. తెల్లటి మీసం, గోటీ గడ్డం. కళ్లకి అద్దాలు లేవు. కాంటాక్ట్ లెన్సులు అనుకుంటా.

రాత్రి చీకట్లు ముసురుకుంటుంటే నాకు మంచి ఆతిథ్యం ఇచ్చాడు. ఇంట్లో నర్సింగ్ ఆర్డర్లీ ఒకామె, బయట కారు డ్రైవరు తప్ప ఎవరూ లేరు. కానీ రోటీలు, పులావ్, చికెన్ కర్రీలతో, స్కాచ్, విస్కీ టమోటా సూప్ లతో, ఐస్‌క్రీంతో మంచి డిన్నర్ ఇచ్చాడు.

“ఇంతకీ నీ రిసెర్చి చెప్పావు కాదు,” అన్నాను. అందరం డ్రాయింగ్ రూంలో కూర్చున్నాం. స్టాఫ్ వెళ్లిపోయారు. అడవిలో ఇప్పుడు దట్టంగా చీకటి అలుముకుంది. నిశ్శబ్దంలో చెవులు పగిలేలా కీచురాళ్ల మోత మొదలయింది.



"నీకర్థం కావాలంటే నీకు నా అంత తెలివితేటలు ఉండాలిరా! నువ్వు డాక్టర్‌వైనా నీకర్థం కాని విషయాలు చాలా వున్నాయి. సింపుల్‌గా చెబుతా! విను!"

హసిత నాకేసి అదోలా చూసింది. వీడి గర్వం సంగతి నాకు తెలుసు. నా భార్యకి తెలీదు కదా.

వీడి గర్వం ఇప్పుడు 'మెగలోమానియా' అహంకారంలోకి ఎదిగినట్లుంది.

"ఒరేయి అనురాగ్, చావు ఎందుకు సంభవిస్తుందో తెలుసు కదా?"

నేను తెల్ల మొఖం వేశాను "ఏ కారణం అయినా వుండచ్చు. హర్ట్ ఎటాక్, స్ట్రోక్, కేన్సర్, ఏక్సిడెంట్..."

"నీ ముఖం. నువ్వు చెప్పమ్మా డాక్టర్ హసిత."

హసిత తడబడింది."కొలెస్టరాల్ ఎక్కువ అవడం, షుగరు వ్యాధి, రక్తస్రావం..."

"అబ్బ! మీ ఇద్దరికీ అస్సలు తెలివే లేదు! చివరిదే కొంత వరకూ కరెక్ట్."

"అంటే?" ఇద్దరం అడిగాం.

"ఆక్సిజన్ లేకపోవడం. జబ్బు ఏదయినా కానీ చివరికి ఆక్సిజన్ లేకనే అవయవాలు దెబ్బతిని చచ్చుపడిపోతాయి. ఉదాహరణకి రక్తంలోని హిమోగ్లోబిన్ అన్ని అవయాలకీ అక్సిజన్ సరఫరా చేస్తుంది. రక్తస్రావం జరిగితే హిమోగ్లోబిన్ లేక అక్సిజన్ అందదు. రక్తనాళాలు కొలెస్టరాల్ వల్ల మూసుకుపోతే కూడా అంతే. హర్ట్ ఎటాక్, స్ట్రోక్ వస్తాయి. అంతెందుకు ఏ కారణం వల్ల అక్సిజన్ లేకపోయినా మనిషి చనిపోతాడు. ఓకే?"

"ఓకే!"

"నేను అక్సిజన్ లేకపోయినా మనిషి అవయవాలు బతికించగలిగే మందుని కనిపెట్టాను."

ఇద్దరం 'ఆఁ' అని నోళ్లు తెరిచాం.

"నీ కేమన్నా పిచ్చెక్కిందా రా?" అన్నాను నేను.

"లేదురా! నువ్వే మూర్ఖుడివి. నేను ఇన్ని దశాబ్దాలు ఈ ఏజన్సీ అడవుల్లో తిరిగి ఔషధ వృక్షాలు, మొక్కలన్నీ వెదకి, మనిషి రక్తంలో కలిసి అక్సిజన్‌ని ఎక్కువగా సరఫరా చేయగలిగే మందు కనిపెట్టాను. ఉదాహరణకి హిమోగ్లోబిన్ నాలుగు అక్సిజన్ అణువులను మోసుకెడుతుంది. నా మందు, దాని పేరు, కెమికల్ స్ట్రక్చర్ నీకు అర్థంకావులేరా. అది వంద కణాలు ఆక్సిజన్ని పట్టుకుని తీసుకెళ్తుందిరా. అవయవాలు చచ్చుపడవు."

"అంటే?"

"అంటే ఎస్ఫిక్సియా వచ్చిందనుకో. ఈ మందు అక్సిజన్‌ని ఇస్తుంది. నీళ్లలో మునిగినా, ఏక్సిడెంటులో రక్తస్రావం జరిగినా, గుండెపోటు వచ్చినా... గుండె ఆక్సిజన్ లేక ఆగిపోయినా ఈ మందు ఇంజెక్షన్ చేస్తే ఆ రోగికి ఆక్సిజన్ దొరుకుతుంది. ఇంతకంటే నీకర్థం అయేట్లు చెప్పలేనురా !"

"మై గాడ్! ఆ ఇంజక్షన్ ఎమర్జెన్సీలో పేషంట్ ఎక్కడో వుంటే ఎలా ఇస్తాం?"

"అవును. అది ఒక సమస్య. ఇదీకాక, ఇది ఏరోజుకారోజు మూత్రపిండాల నుంచి ఇన్యాక్టివేట్ అయి విసర్జించబడుతుంది. ఏక్షన్ ఉండదు. రోజు ఇవ్వాలి. రోజు ఇస్తే చాలా ఖరీదు కూడా."

"అదే కిటుకు," అన్నా.

"మరి ఎలా మార్కెట్ చేస్తావోయ్? ఎప్పుడో వచ్చే జబ్బుకి రోజూ ఎలా? ఎమర్జన్సీ డ్రగ్ కింద ఇవ్వచ్చు. కాని ఈ లోపల వాడు చచ్చిపోతాడు కదా. ప్రాక్టికల్ కాదు రా."

"అహ్హహ్హ!" నవ్వసాగాడు రంగనాథం.

"ఆలోచించా. దీనికి ఉపాయం, చెట్ల నుంచి తీసిన ఈ ఒక E Coli అనే సూక్ష్మజీవిలో పెట్టా. ఇది ఆ మాలిక్యూల్ ను తయారు చేసి, దాన్ని ఒక E Coli వైరస్‌లో పెరిగేట్లు చేస్తుంది. వైరసులు మనిషి కణాల్లో ప్రవేశించి DNAని వాడుకుంటూ పెరుగుతాయి. అవి ఆ మందుని మనిషి శరీరంలో తయారుచేస్తాయి. రికాంబినెంట్ టెక్నాలజీ అని మందుల పరిశ్రమలలో వాడుతున్నారు. నేను ఈ వైరస్‌ని టీకాలు ద్వారా మనిషికిస్తే ఆక్సిజన్ శరీరంలో పెరిగి వాడికి ఆ మందుని తయారుచేస్తుందని వూహించి అలా చేసి సక్సెస్ అయ్యాను. నా ల్యాబ్‌లో కల్చర్లన్నీ ఈ వైరస్‌వే. అహ్హాహ్హా! E Coliని కూడా పెంచాను. హైబ్రిడోమాతో వైరస్‌లని చేశాను. హ్హా హ్హా హ్హా." విపరీతంగా నవ్వి నవ్వి వాడికి దగ్గు వచ్చింది.

దగ్గి కళ్లు తుడుచుకొని అన్నాడు. "రికాంబినెంట్ DNA Technology తెలుసా నీకు? అదే ఇది. నా పరిశోధనకి నోబుల్ ప్రైజ్ రావాలి అసలు నాకు! ఈ వూళ్లో కోయవాళ్లందరికీ ఈ వైరస్ టీకాలు ఇచ్చాను. పరిశీలించాను. అద్భుతం. వాళ్లెవరూ రక్తస్రావం అయినా, హార్ట్ ఎటాక్ వచ్చినా చావడంలేదు. బతుకుతున్నారు. ఇది ఆరు నెలలుగా గమనించా. ఇక ఈ వాక్సిన్‌కు పెటెంట్ హక్కులు తీసుకుని తయారుచేయడమే తరువాయి!"

"అది అంత తేలికగాదు భాయి!" అన్నాను.

వీడి గర్వం చిరాకొచ్చింది.

"జంతువులకిచ్చి, మనుషులకిచ్చీ సరిగ్గా పరిశోధనలు చేసి సైడ్ ఎఫెక్ట్స్ లేవని నిరూపించాలి. అయినా ఆ మాలిక్యూల్ పేరేంటిరా? అయినా ఈ మారుమూల వైరస్ ల్యాబ్ ఏమిటిరా? ఎలా?"

"నీ బుర్రకి అర్థం కాని కెమికల్ ప్రాసెస్‌రా అది. వాక్సిన్ చేయడానికే పదేళ్లు పట్టింది. రూలు ప్రకారం జంతువులలో అంటే ఎలకలలో, కోతులలో ఇచ్చి చూడడానికి మరో ఐదేళ్లు పట్టింది. ఇక ఫేజ్ 3 అంటే మనుషుల్లో ఒక ఆరునెలలు చూసానుకదా. ఇంకెన్నాళ్లు. దీనికి  మరొక ఐదేళ్లు పడుతుంది. ఎవడాగుతాడు అన్నాళ్లు? హ్హా హ్హా హ్హా!" నవ్వసాగాడు. "నేనుంటానా బతికి అన్నాళ్లు?"

హసిత అంది.. "సార్, జంతువుల మీద ప్రయోగాలలో జరిగింది. మనుషులలో జరగకపోవచ్చునేమో కదా. డ్రగ్ కంట్రోల్ అధారిటీ ఒప్పుకోకుండా ఎలా మార్కెట్ చేస్తారు?"

రంగనాథం లేచి నిల్చుని పచార్లు చేయసాగాడు.



పాత స్నేహం జ్ఞాపకార్థం బ్లాక్ లేబుల్ జానీవాకర్ విస్కీ బాటిల్ ఓపెన్ చేసి పెట్టాడు. అతను తాగుతున్నాడు. నేను తాగుతున్నాను వింటూ.

కాని వాడు ఒక తీక్షణమైన పిచ్చి ఆవేశంలో వున్నాడు. లోపలకి పోయి పెద్ద ఫైలు తీసుకొచ్చి, ఇంకో కవర్లో సిడిలు పెన్ డ్రైవ్‌లు కూడా తీసుకొచ్చి బల్ల మీద పెట్టాడు.

"ఒరే అనురాగ్. నువ్వు నా చిన్నప్పటి ఫ్రెండువి, ఈ ఫార్ములాలు మందుల తయారీ ప్రక్రియ అంతా నీకు ఇచ్చేస్తున్నాను. నువ్వు నీ భార్య డాక్టర్లు. తీసు కెళ్లండి. దీనిని మార్కెట్ చేసుకోండి. మిలియన్ల డబ్బు నీ సొంతం. ఇదే నీకు నేనిచ్చే బహుమతిరా!"

తాగినదంతా ఒక్కసారి మత్తు దిగింది. "ఏమిటి మాట్లాడుతున్నావురా? ఫేజ్ 3 ట్రయల్ చేసి నువ్వే ఈ మందు తయరుచేసుకోవచ్చు కదా? ఇన్ని దశాబ్దాల కష్టం... ఇంత పరిశోధన చేసి... ఇదేంటిరా?"

హసితలో చలనం. వేగంగా లేచి నిలబడి "థ్యాంక్యూ సర్, మేం మీ ఆశయం నెరవేరుస్తాం!" కవరు తీసుకొంటోంది.

ఎప్పుడూలేనిది హసిత కళ్లలో దురాశా, మిలి యన్ల కలల మెరపు చూశాను నేను. డబ్బు... డబ్బు మహిమ!

"ఈ ఏజన్సీలోని కోయవాళ్లందరికీ ఈ మందు ఇచ్చాను. అదే మానవులలో ఫేజ్ 3 ప్రయోగం. ఇక్కడ ఒక ఫ్రీ క్లినిక్ కూడా నడుపుతున్నాను. అందరికీ ఇంజ క్షన్లు చేసేశాను. జనాభా మూడువేల మంది. ఆశ్చర్యం.. అందరికీ బ్రహ్మాండంగా పనిచేస్తోంది! దెబ్బలు తగిలినా, ఏక్సిడెంట్లో రక్తం పోయినా చావడంలేదు. వారం రోజుల పైనే బతుకుతున్నారు."

"మరి...?"

"ఒక చిన్న ఇబ్బంది. ఈ మందు పేరు 'ఏంటీ డెత్' అని పెట్టాను అనుకో. ఇది శరీరంలో కండరాల్లో గుండెలో, నరాల్లో పనిచేస్తోంది. కాని మెదడులోని రక్తానికీ మెదడుకీ మధ్య వుండే అడ్డంకిని (Blood Brain Barrier) దాటడంలేదు. రక్తస్రావం వల్ల ఆక్సిజన్ లేక మెదడు చచ్చిపోతోంది. అంటే సెరిబ్రల్ కార్టెక్స్ దెబ్బ తింటోంది. కాని ఈ మందు వల్ల మెదడు కింది భాగాలు లింబిక్ సిస్టమ్, మెడుల్లా సెరిబెల్లం పని చేస్తున్నాయి. కార్టెక్స్ పోవడంవల్ల విచక్షణ పోతోంది. కాని జంతువుల్లా ఆటోమాటిక్ చర్యలు మాత్రం మిగిలిపోయాయి!"

"అంటే!"

"అంటే! అంటే!"

వాడు వికారంగా నవ్వాడు. కిక్కెక్కువయిందా లేక విజయోత్సాహంలో వున్నాడా లేక పిచ్చిపట్టిందా?

"వాళ్లని తుపాకీతో కొట్టినా, కత్తితో గుండెలో పొడిచినా, నీళ్లలో ముంచినా చావరు. మెదడు మాత్రం పోతోంది. ఆలోచన, వివేచన, నియంత్రణా శక్తులు పోతున్నాయి. జంతువులలాగ ఆటోమాటిక్‌గా పని చేసే Flight and Fright. ఆహారం కోసం యుద్ధం చేయడం, అపాయం అయితే పారిపోవడం మాత్రం చేస్తున్నారు. హ్హా!హ్హా!హ్హా! మరి జంతువులలో ఈ మందు పని చేసింది కదా! జంతువుల్లా అయిపోయారు. ఆకలేస్తే పులిలా మాంసం కావాలి !"

నాకు వణుకు వచ్చింది.

"అదేంటిరా? అలా అయిపోతే వాళ్లని మనుషులు అనరురా..... వాళ్లని...." గొంతులోని మాట పూడుకు పోయింది. "జాంబీలు... జాంబీలు అంటార్రా!"

హసిత అరిచింది. "పర్వాలేదు సార్. కొద్ది మార్పులు చేయించచ్చు. ఫార్మసీ ప్రొఫెసర్లతో మాట్లాడి మేం మందు స్ట్రక్చర్ మార్చిస్తాం. ఫేజ్ 3 మళ్లా చేస్తాం."

బయట చలిగాలి హోరున వీస్తోంది. దూరాన ఎందరో మనుషులు కలకలంతో వస్తున్న చపవిడు. లేక నా చెవులు నన్ను మోసం చేస్తున్నాయా?

రంగనాథం ఇపవిడు ఆగిపోయాడు.

"వాళ్లు వస్తున్నారు! ఈమధ్య రాత్రిళ్లు వీళ్లకి ఆకలి ఎక్కువవుతోంది. జంతువుల్లా ఆఘ్రాణశక్తి పెరిగింది. వాసనని బట్టి తిండి వెతుక్కుంటూ వస్తు న్నారు. బ్యాడ్‌లక్. నా వైరస్ మందు నాకు పని చేయదు. దాన్ని హేండిల్ చేసి రెసిస్టెంట్ అయిపోయాను. వీళ్లకి మాంసం వాసన, రక్తం వాసన తగిలితే ఏమయినా చేస్తారు."

ఇంటి బయట ఒకరకమైన గుర్రుమనే చపవిడు, మనుషుల కదలికల అడుగుల ధ్వని ఎక్కువయింది. రంగనాథం గదిలోకి పరిగెత్తాడు. బయటకికొచ్చిన ప్పుడు వాడి చేతుల్లో మూడు రైఫిల్స్ తళతళ మెరుస్తూ వున్నాయి. ఒకటి నామీద, ఒకటి హసితకి విసిరేశాడు.

"ఇవి వ్యూ ఫైండర్‌లో లేజర్ పాయింటర్ వున్న గన్స్. సరిగా తలకి గురి చూసి నుదుటి మీద షూట్ చేయాలి. అప్పుడే వాళ్లు చస్తారు. ఎందుకంటే మెదడు మీద నా మందు పనిచేయదు. మిగతా శరీరంలో ఎన్ని బుల్లెట్లు వెయ్యి, నా మందు ప్రభావం వల్ల వాళ్లకి చావు రాదు. వాళ్లు ఆకలి మీద వున్నారు. రోజు ఇలాగే తిరుగు తున్నారు. ఇప్పుడు.. ఇప్పుడు నరభక్షకులైపోయారు! నేను వాళ్లని ఆపుతాను. మీరు పారిపోండి. అందుకే పిలిపించాను ఆ ఫైల్స్ సీడిలు ప్రాజెక్టు అంతా మీవి!"

తలుపు మీద దడాదడా చప్పుడు ఎక్కువైయింది. కొద్ది కొద్దిగా తలుపు పగిలి పెచ్చులు ఊడిపోతున్నాయి.

హసిత ఫైళ్లు సిడిలు అన్నీ కలబెట్టి ఒక చేత్తో తుపాకి పట్టుకొని, "వెనుక దారి ఎక్కడ?" అని అరిచింది.

"నాకు గన్ పేల్చడం రాదు. నేను పారిపోతాను. అనురాగ్ రా, త్వరగా. ఈ ప్రాజెక్ట్ మనది!"

రంగనాథం అన్నాడు "వెనక వాళ్లు వెంట బడతారు! హసితా, టేకిట్ ఈజీ. గన్ గురిపెట్టి వ్యూ ఫైండర్లో చూసి తలకి గురిపెట్టి ఎర్రటి + గుర్తు మధ్య వాడి తలమీద బడగానే ట్రిగ్గర్ నొక్కు అంతే. ఇక పో! కింద సెల్లార్ వెనక తలుపు వుంది. నా ప్రాజెక్ట్ జాగ్రత్త!"

బయట భీకరంగా మనుషుల ములుగులు, చప్పుళ్లు. నేను గన్ రెండు చేతులతో పట్టుకుని కిటికి లోంచి బయటకు తొంగి చూశాను.

డజన్ల కొద్ది కోయలు ఆడ, మగ ఎర్రటి బట్టలతో తలమీద కొప్పులతో తూలుతూ నడుస్తూ వస్తున్నారు. ఎవరి కళ్లల్లో జీవంలేదు. కొంతమంది అప్పుడే లోపలికి వచ్చేసి మెయిన్ డోర్ మీద చేతులతో దడదడా బాదు తున్నారు. కొంతమంది బిల్డింగ్ వెనకవైపు వెళతున్నారు.

నాకు ఒళ్లంతా చెమటలు పోసింది. ప్రాణ భయంతో వెనక్కి వెనక్కి పరిగెడుతున్నాను.

డ్రాయింగ్ రూం.. బెడ్ రూం... కిచన్... బ్యాక్ డోర్. అప్పటికే హసిత అక్కడికి చేరుకుంది. అక్కడ కూడా తలుపు చప్పుళ్లు. వాళ్లు కిటికిలోంచి ఎర్రటి కళ్లతో చూస్తున్నారు.

క్రిందకి, మెట్లు మీదుగా, సెల్లార్‌లోకి ల్యాబ్, ల్యాబ్ నిండా మైక్రోస్కోప్‌లు, పరికరాలు, కల్చర్ ట్యూబులు.....

హసిత ముందు పరిగెడుతోంది "ఎక్కడ... ఎక్కడ బయటకి దారి? రా! అనురాగ్! ఎలాగో బయట పడదాం."

పై నుంచి ధనాధనా తుపాకి పేలుళ్లు ఓ పది నిముషాలు వినిపించాయి.

హసిత ఏడుస్తూ పరిగెడుతోంది.

"నాకు తుపాకీ పేల్చడం రాదు!"

నేనన్నా.. "వెళ్లద్దు వెళ్లద్దు హసితా! బయటకి పోవద్దు ఇక్కడే దాక్కుందాం. బయటకి పోతే డేంజర్!"

"నో!నో! నేనీ ప్రాజెక్ట్ బయటకి తీసుకుపోవాలి!" అంటూ పరిగెత్తింది.

"ఇదిగో బ్యాక్ డోర్!" ల్యాబ్ వెనుక.

నేను స్థాణువునైపోయాను.

పైన తుపాకి చప్పుళ్లు ఆగిపోయాయి. తూలుతూ నడుస్తున్న పాదాల చప్పుళ్లు. పెద్దగా రంగనాథం ములుగు.....

హసిత ల్యాబ్ వెనుక తలుపు తెరిచి బయటకు వెళ్లనే వెళ్లింది. కాని అక్కడ నలుగురు కోయ స్త్రీలు తూలుతూ నిలబడి వున్నారు.

కోయ జాంబీలు ఎర్రటి చీరలలో విరబోసిన జుట్లతో ఉన్నారు. వాళ్ల కళ్లు నిప్పుల్లా మెరుస్తున్నాయి. రాత్రి పూట జంతువుల్లా.

ఇప్పుడు వెనక ద్వారం ఖాళీ అయింది. ఎవరూ లేరు. నా కారు ఇంటి ముందు పోర్టికోలో వుంది. అక్కడకి వెళ్లడం సురక్షితం కాదు.

నేను బయటకి వచ్చా గన్ పట్టుకుని అటూ ఇటూ చూశాను.

హసిత పిచ్చిపట్టిన దానిలా గన్ చుట్టూ తిప్పుతూ పేల్చసాగింది.

ఆమె చుట్టూ కోయ వాళ్లందరూ మూగారు. వాళ్లే కోయ విగతజీవులు, జీవన్మృతులు. వాళ్లకి ఏమీ అవడంలేదు. బులెట్స్ వాళ్లని ఏం చేయవు.

హ....సి.....తా... అదేపనిగా అరిచాను.

ధన్.. ధన్.. ధన్.. ఆమె గన్, నా గన్ పేలాయి. ఎవరికీ తలలో తగలలేదు.

వాళ్లందరూ ఆమెని చుట్టుముట్టారు గుంపుగా.

కెవ్వున కేక.

నేను అప్రతిభుడనై పోయాను.

భయం విషాదం కలగలుపుగా.

కాని విజ్ఞత నన్ను పక్కదారిలోకి నడిపించింది.

'మన్యం రిసెర్చి సెంటర్' కాంపౌండ్ నిండా ఎక్కడ పడితే అక్కడ కోయ విగత జీవులు. గుంపులు గుంపులుగా తూలుతున్నారు. వాళ్లకి ఆకలి. స్పృహ లేదు. వాళ్లకి దాహం... మనుష్య రక్తం. అయినా సరే వాళ్లకి చావులేదు, చావరు.

వాళ్లు జంతువులతో సమానం అయిపోయారు. పైగా వాళ్లకి మరణం లేదు.

పరిగెత్తి గార్డెన్‌లోకి... చెట్లలోకి... చీకట్లోకి... కాంపౌండ్ వాల్ పక్కన నడుచుకుంటూ మెల్లగా గోడ మీదకి పాకి అవతలి వైపు దూకాను.

కాంపౌండ్ వాల్ పైన ముళ్ల తీగల కంచె కాలుకి గుచ్చుకుంది. ఆ ముళ్లు నా ప్యాంటుని చీల్చి చీల్చి ముక్కలు చేశాయి. అదృష్టం రక్తం రాలేదు. గాయం కాలేదు.

లోయలోంచి కొండ పైన రోడ్డు మీదకి ఎక్క సాగాను. భయంతో ఎక్కడలేని బలం కాళ్లలోకొచ్చింది. రాళ్లురప్పలు, పొదలు ముళ్లు. ఎవరెస్ట్ ఎక్కిన టెన్జింగ్ నార్కేలా ఫీలయ్యాను. పైకి పాకాను.

అది ప్రాణభయం.

పాకి పాకి కొండ ఎత్తున చెట్ల మధ్య మెలికలు తిరిగిన తారు రోడ్డు మీదకి చేరుకున్నాను. చల్లటి నల్లటి రోడ్డు. తూలుకుంటూ పరిగెత్తాను.

ఇంక నా శరీరం గాయంకాలేదు. లోపల ప్యాంటు బూట్లు మేజోళ్లు రక్షించాయి. కాబట్టి రక్తం కారలేదు.



వాళ్లకి నా వాసన ఇంక దొరకదు.

వెనక్కి తిరిగి చూశాను.

పదినిముషాలు మాత్రమే. క్రింద దూరాన వాళ్లు రిసెర్చ్ సెంటర్ చుట్టూ నీడల్లా తూలుతూ నడుస్తున్నారు.

ఒకచోట... హసిత పడి పోయిన చోట గుంపులా వున్నారు.

భయంతో కళ్లు మూసుకున్నాను.

అడవి నిర్మానుష్యంగా వుంది. కీచురాళ్ల మోత కర్ణ కఠోరంగా వుంది. చీకటి. ఎన్ని రహస్యాలో దాచుకున్న చీకటి.

మెల్లగా రోడ్డు మీద నడిచి, ఒక్క ఉదుటున వేగంగా పరిగెత్తాను.

వేగంగా... వేగంగా... ఆ పీడకలకి దూరంగా...

ఆ ప్రాజెక్ట్ పేపర్లు ఆశతో గుండెకి అదుముకున్న హసిత, దశాబ్దాలు కృషిచేసి దురాశతో పిచ్చివాడైన రంగనాథం...

మళ్లా ఆగి వెనక్కి తిరిగి రోడ్డు అంచు నుంచి లోయకి చూశాను.

కొండ అడుగున లోయలో రిసెర్చి సెంటర్ మంటల్లో తగలబడిపోతోంది. ఎర్రగా వెలిగిపోతోంది.

కోయ జాంబీలు బిల్డింగ్‌లో షార్ట్ సర్క్యూట్ చేశాయా? భవనంలో అగ్ని ప్రజ్వరిల్లింది.

రోడ్డు మీద ఎవరూ లేరు. రంగనాథం కోసం అతని స్టాఫ్ కూడా వెళ్తున్నట్లు లేరు!

భావితరాలకి చెప్పడానికి కూడా ఏమీలేదు. అంతా దగ్ధమైపోయింది.

ఇంకా వేగంగా పరిగెత్తసాగాను.

సృష్టిలో తీయనిది స్నేహమేనోయి! స్నేహం కాదు... ప్రేమ! ప్రేమ కాదు డబ్బు... కాదు ప్రాణం ముఖ్యం.

పరిగెత్తాను.

రెండు కన్నీటి బొట్లు చెంపల మీదుగా జారాయి, చెమట బొట్లతో సహా. ❀




*సాహిత్యంలో 'స్వామి'గా వ్యవహరించబడే బండి నారాయణ స్వామి రాయలసీమ బహుజన సమూహానికి చెందిన కథకుడు, నవలాకారుడు. నడకలో నడతలో నిఖార్సైన పల్లెటూళ్లకు చెందిన 'పాతమనిషి'. ఇటీవల కాలంలో రచయిత స్థితి నుంచి కార్యకర్తగానూ మారి, తన ప్రాంతం కోసం పనిచేస్తున్న వాడు. తానా నవలల పోటీలో బహుమతి పొంది, తానా ప్రచురించిన ఆయన 'శప్తభూమి' నవల కేంద్ర సాహిత్య అకాడమి అవార్డుకు ఎంపికైన సందర్భంగా ఆయన ఈ నవలకు రాసిన ముందుమాట మీకోసం...*

# శప్తభూమి నవలను రాయించిన క్రమం ఒకటుంది

## బండి నారాయణస్వామి

ఇది రాయలసీమ చారిత్రక నవల. దళిత బహుజన చారిత్రక నవల. ఈ నవల రాయడానికి దారితీసిన పరిస్థితులు కొన్ని ఉన్నాయి. ఈ రచనకు వెనుక పనిచేసిన ఆలోచనాక్రమం కూడా ఒకటుంది.

నేను తగరకుంట హైస్కూలులో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రోజులవి. సద్ది కట్టుకుని, జీపులో వస్తూపోతూ వున్నప్పుడల్లా, రోడ్డు పక్కన చెట్టు కింద ఒక తెల్లటి సమాధి నిద్రపోతూ కనిపించేది. ఆ సమాధి ఎవరిది? అది సనప రాజులు గుర్రాలెక్కి, వెంటాడి, వేటాడి చంపిన ఒక గాలిదేవర మనిషి సమాధి! శతాబ్దాల రాయలసీమ కరువు కాటకాలకూ, వర్షాభావానికీ అతని మరణం ఒక చారిత్రక దాఖలా!!

తగరకుంటలో ఏటేటా, గులిగానప్ప పరస జరుగుతుంది. కొత్తగా పెళ్లైన మాదిగ కులం జంటలు ఆ పరసలో గుండ్లు కొట్టించుకుని, సున్నం బొట్లు పెట్టించుకుంటారు. వారి తాత, ముత్తాతలు ఎప్పుడో కులం హద్దులు దాటిన నేరానికి ఇప్పటికీ వారికి ఆ బోడిగుండ్ల శిక్ష! శతాబ్దాల అస్పృశ్యతకు ఇది ఒక చారిత్రక దాఖలా.

బండమీదపల్లిలో కదిరప్పస్వామి పరస జరుగుతుంది. ఆ కదిరప్ప స్వామి పరస వెనుకల కూడా గులిగానప్ప పరస మాదిరే ఒక కథ ఉంది. రెండు వందల సంవత్సరాల క్రితం, మాదిగ జనోద్ధరణకై ప్రాణాలర్పించిన మాదిగ మహాపురుషుడు కదిరప్ప. మాదిగల చైతన్యానికి, పోరాటానికి అతడు శతాబ్దాల క్రిందటి చారిత్రక దాఖలా.

రాయలసీమ జనపదాలలో చెట్ల క్రింద, అరుగుల మీద అనేక వీరగల్లులు కనిపిస్తుంటాయి. దొంగల నుండి, పక్క సంస్థానాల నుండి వచ్చిపడే దోపిడీ దారుల నుండీ, తమ గ్రామాలను కాపాడే ప్రయత్నంలో అసువులు బాసిన వీరుల జ్ఞాపకార్థం చెక్కినవే, ఆ వీరగల్లులు! తమ ఊర్లనీ ప్రజలనూ కాపాడుకునే రాయలసీమ వీరుల త్యాగశక్తికి ఆ వీర శిలలు ఒక చారిత్రక దాఖలా.

మొదట్లో వర్షం కోసం ప్రాణాలర్పించిన గాలిదేవర మనిషి సంఘటనను రాయలసీమ కరువుల చరిత్ర కథగా రాస్తే ఎట్లుంటుంది అనుకుని ఆలోచించేవాడిని. గులిగానప్ప పరసలో మాదిగల బోడి

గుండ్ల దురన్యాయాన్ని చారిత్రక దళితకథగా రాస్తే ఎట్లుంటుంది అని కూడా ఆలోచించే వాడిని. కానీ, పజ్జెనిమిదవ శతాబ్దంలోని చారిత్రక ఘటనలను ఒక్కొక్కటినీ విన్న కొద్దీ, చదివినకొద్దీ ఆ చారిత్రక సంఘటన లనే ఒక కథామాలిక వంటి చారిత్రక నవలగా ఎందుకు రాయకూడదు? అనిపించింది. ఆ విధంగా కథ నుండి నవలారచనకు ఆలో చనాక్రమం కొనసాగింది.

ఈ రాయలసీమ చారిత్రక నవల రాయడానికి ఇంకొక వర్తమాన సందర్భం కూడా దోహదం చేసింది. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్న రోజు లవి! అప్పటికి, కర్నూలులోని మేధావులు అరుణ్, పాణి, బాలసుందరం, డా॥ క్రిష్ణ మూర్తి, కీ.శే. మాధవస్వామి వంటివారు Not Bifurcation, only trifurcation అని నినది స్తున్నారు. అనంతపురంలో, తెలంగాణ ఉద్య మాన్ని సమర్థించే నాబోటి కొంతమందికి బెది రింపులు ఎదురవుతున్నాయి. అనంతపురం లో రాయలసీమకు రావలసిన నీటివాటాను డిమాండ్ చేసే ఎం.వి. రమణారెడ్డి సభను రాయలసీమ సమైక్యాంధ్ర శూరులే ధ్వంసం చేసినారు. (అప్పటికే కోస్తావారు, తెలంగాణ విభజన నేపథ్యంలో పోలవరం వంటి జాతీయ ప్రాజెక్టు సాధన కోసం పావులు కదుపుతున్నా రన్న స్పృహ కూడా ఈ రాయలసీమ రాజకీయ నాయకులకు లేదు.) రాయలసీమ తన భాషను మరిచి, సంస్కృతిని మరిచి, చరిత్రలో తనకు జరిగిన ద్రోహాలను మరిచి, సమైక్యాంధ్ర ఉద్యమంలో తన రాయలసీమ అస్తిత్వాన్ని దివాళా తీసుకుంటున్న సందర్భం లో ఈ రచయిత దిగులు పడినాడు, ఖేద పడినాడు, కోపగించుకున్నాడు. తెలంగాణ భాష, యాస, చరిత్ర, సంస్కృతి,



తెలంగాణ ఉద్యమక్రమంలో తెలంగాణ ప్రాంతం చారిత్రకంగా, సాంస్కృతికంగా దాదాపు పునరు జ్జీవం పొందింది. కానీ తెలంగాణ విడిపోయిన క్రమంలో రాయలసీమ అస్తిత్వం ప్రశ్నార్థకమైంది. రాయల సీమ ప్రాంత మూలాలను సామాజి కంగా, రాజకీయంగా, చారిత్రకంగా, సాంస్కృతికంగా పరిచయం చేయాలనే ఉద్దేశమే ఈ 'శప్తభూమి' నవలను రాయించింది.

గురజాడ ఎడిట్ చేసిన 'ద వార్స్ ఆఫ్ రాజాస్' కైఫీయత్ నుంచి కథా వాతావరణాన్ని మాత్రమే తీసుకున్నాను. అప్పటి రాజులు, ఆస్థానాలు, కుట్రలు, యుద్ధాలు... అదీ రాచరిక వాతావరణం. ఈ రాచరిక వాతావరణంలో అణచివేతలను అనుభవించిన దళిత బహుజనులే ఈ నవలకు మూలకథ అయినారు. ఈ నవలలో వీరమంటపం, కురవల పరస, గులిగానప్ప పరస, సతీసహగమనం... ఈ సందర్భాలన్నీ వాస్తవ మైనవి. ప్రజల పాత్రలు కాల్పనికమైనవి. సిద్దరామప్పనాయుడు, కరిహుళ బసవప్ప, బళ్లారి రామప్పనాయుడు, అనంతపురం రామప్పనాయుడు, సిద్దప్పనాయుడు... ఇటువంటి రాచరిక పాత్రలు మాత్రం కైఫీయత్ నుంచి తీసుకున్నాను. బిల్లే ఎల్లప్ప, కోడెనీలడు, ఇమ్మడమ్మ, హరియక్క, నాగప్పప్రెగడ, నిడు మామిడి స్వామి, వీరనారాయణరెడ్డి, కంబళి శరభుడు, నల్ల నాగిరెడ్డి, ఎర్ర నాగిరెడ్డి, బయన్నగారి అనంతయ్య శ్రేష్ఠి, కోమటి పడుచు, పద్మసాని, నాగసాని, తిక్కస్వామి, గొల్లపడుచు, మన్నారుదాసు... ఈ పాత్రలన్నీ కల్పితపాత్రలు. కానీ, చరిత్రలో జరిగిన వాస్తవ సంఘటనలకు ప్రాతినిధ్యం వహించే పాత్రలు. మంగలి గైరమ్మ, విలియం బ్రౌను, మాదల కందప్ప, జక్కుల ఉమాదేవి... వీరంతా చరిత్రలో జీవించిన నిజమైన పాత్రలు.



*ఊహకు వాస్తవాన్ని జోడించడం కాదు. ఒక చారిత్రక వాస్తవాన్ని పాత్రలుగా ఊహించి రాసిన నవల ఇది. ఇంతవరకు నేను చేసిన రచనాక్రమం ఒకటైతే, 'శప్తభూమి' రచనాక్రమం ఇంకొకటి. ఇదివరకు నేను రాసిన, చిత్రించిన పాత్రలకు సమాజంలో మోడల్స్ ఉన్నారు. కానీ ఈ నవలలోని చారిత్రక పాత్రలకు మోడల్స్ లేరు. కేవలం రికార్డ్ అయిన చారిత్రక సందర్భాలు మాత్రమే ఉన్నాయి. సామాజిక మోడల్స్ లేకుండా ఒక పాత్రను సృష్టించడం ఎక్కువ మేధోశ్రమతో కూడుకున్నది. ఈ నవలలో ఈ స్థితిని అనుభవించవలసివచ్చింది. ఉదాహరణకు కంబళి శరభుడి పాత్ర. కంబళి శరభడు 18వ శతాబ్దంలోని దళిత వాస్తవికత. ఇది చారిత్రక వాస్తవికత. ఈ చారిత్రక వాస్తవికతను ఒక పాత్రగా ఊహించడమే కంబళి శరభడు.*

సాహిత్యాలు పునరుజ్జీవనం పొందుతున్న సందర్భంలోనే రాయలసీమ ప్రాంతీయ అస్తిత్వం ప్రశ్నార్థకమయ్యింది. ఈ దశలోనే రాయల సీమ కోసం ఏదో చేయాలని, ఏదో రాయాలని చేతులు పిసిక్కుంటూ ఆలోచించాల్సిన అవసరం వచ్చింది. ఈ క్రమంలోనే రాయలసీమ చారిత్రక నవల రాయడానికి బీజం పడింది. కరువునీ, వర్షాన్నీ ఐతిహాసిక స్థాయికి చేర్చిన ఆర్.కె. నారాయణన్‌గారి 'గైడ్' కూడా అప్పటికి నాలో, సన్నసన్నగా మెదులుతూనే వుంది.

పజ్జెనిమిదవ శతాబ్దపు రాయలసీమ చరిత్రను అధ్యయనం చేసినపుడు రాయలసీమ ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, మత విషయాలు కొత్తకొత్తగా తెలిసివచ్చినాయి. నాటి హండేరాజుల యుద్ధాలు, నాయంకర వ్యవస్థా, ఆ కాలపు రాజకీయ పార్శ్వాన్ని తెలియజేసినాయి. గ్రామ మాన్యాలు, చేను మాన్యాలు, అగ్రహారిక గ్రామాలు, వారం సంతలు, వర్తకశ్రేణులు, పన్నులూ సుంకాలూ ఆ కాలపు ఆర్థిక పార్శ్వాన్ని తెలియజేసినాయి. కులం కట్టడులు, కులం పంచాయితీలు, ద్వంద్వయుద్ధాలు, గర్భగుడులలో స్త్రీల పట్ల పూజారుల లైంగిక అకృత్యాలు, మాల మాదిగల అస్పృశ్యత, సతీ సహగమనాలు, రైతు ఇల్లాండ్ర లైంగిక దోపిడీ... ఇవి ఆ కాలపు సామాజిక పార్శ్వాన్ని తెలియజేసినాయి. అప్పటి పెళ్లి పేరింటాళ్లు, దేవదాసి వ్యవస్థ, అప్పుడప్పుడే మొదలైన ఆంగ్లవిద్య, అప్పటికి ఇంకా కొనసాగుతూనే వున్న సంప్రదాయిక కళలు, విద్యలూ; కుల పురాణాలూ, కుటుంబ చరిత్రలూ ఇవి ఆ కాలపు సాంస్కృతిక పార్శ్వాన్ని తెలియజేసినాయి. ముస్లింలు హిందువుల గుడులను కూలగొట్టడమూ, హిందువుల మీదపడి దాడి చేయడమూ, ముస్లిం రాజ్యాలు సతీసహగమనం వంటి మూఢవిశ్వాసాలను నిషేధించిన క్రమమూ, వీరాచారం క్రతువులూ... ఇవి ఆ కాలపు మత పార్శ్వాన్ని తెలియజేసినాయి. పజ్జెనిమిదవ శతాబ్దపు ఈ అన్ని పార్శ్వాలూ ఈ నవలలో పాత్రలుగా, సంఘటనలుగా, వర్ణనలుగా చిత్రింపబడినాయి.

ఈ నవలలోని సిద్ధరామప్పనాయుడు, కరిహుళి బసవప్ప, దళవాయి సుబ్బరాయుడు, విలియం బ్రౌను, మాడల కందప్ప వంటివారు ఒకప్పుడు నిజంగా జీవించిన చారిత్రక వ్యక్తులు. కానీ ఈ చారిత్రక వ్యక్తులు పజ్జెనిమిదవ శతాబ్దానికి కాలసూచికలుగా మాత్రమే నవలకు ఉపయోగపడినారు.

ఎల్లప్పజెట్టి, కోడెనీలడు, ఇమ్మడమ్మ, హరియక్క, పద్మసాని, కోమటి పడుచు, బ్రాహ్మణ ఇల్లాలు, వీరనారాయణరెడ్డి, కంబళి శరభడు వంటి వారు పైన పేర్కొన్నవారి మాదిరి, చారిత్రక వ్యక్తులు కారు. చారిత్రక పాత్రలు! ఈ చారిత్రక పాత్రలు చారిత్రక వ్యక్తుల నుండి కాకుండా, చారిత్రక సంఘటనల నుండి కల్పించబడినాయి. వీరమంటపం, గాలి

దేవర, గులిగానప్ప పరస, దేవదాసీ వ్యవస్థ వంటి చారిత్రక వాస్తవికతలకు ఈ కల్పిత పాత్రలు ప్రతి బింబాలు. పజ్జెనిమిదవ శతాబ్దం యొక్క కాల స్వభావమే ఈ కల్పిత పాత్రలని... అంటే చారిత్రక పాత్రలని సృష్టి చేసింది.

ఈ చారిత్రక పాత్రలను సమీక్షించుకుంటు న్నప్పుడు ఈ రచయితకు మరొక సంగతి తెలిసి వచ్చింది. చారిత్రక పాత్రల్లో ఎక్కువమంది అణగారిన వర్గాలవారే అయి వున్నారు. దళిత బహుజన కులాల వారే అయి వున్నారు. ఈ విషయం గుర్తించిన తర్వాత నేను అనుకున్న రాయలసీమ చారిత్రక నవల కాస్తా, రాయలసీమ దళిత బహుజన చారిత్రక నవలగా రూపం తీసుకోవడం ప్రారంభించింది. ఈ విధంగా, చారిత్రక కథ నుండి చారిత్రక నవలకూ, చారిత్రక నవల నుండి దళిత బహుజన చారిత్రక నవలకూ ప్రయాణించిన ఆలోచనాక్రమం కూడా ఈ నవలా రచన వెనుక పనిచేసింది.

పజ్జెనిమిదవ శతాబ్దంలో ప్రజలు మాట్లాడిన భాష గురించి, ఆలోచించవలసి వచ్చినప్పుడు ఒక్క విషయం అర్థమైంది. ఆంధ్రరాష్ట్రంలోని తెలుగు ప్రజల కంటే, ఆంధ్రరాష్ట్రం వెలుపలే మనం విడిచేసి వచ్చిన తెలుగువారు పజ్జెనిమిదవ శతాబ్దపు వాడుక భాషకు దగ్గరగా వున్నారు. పజ్జెనిమిదవ శతాబ్దంలోని తెలుగు భాషాక్రియలకూ, భాషా పదసంపదకూ, ఇంకా అంటిపెట్టుకునే వున్నారు. పజ్జెనిమిదవ శతాబ్దం భాష గురించి స.వెం. రమేష్‌తో మాట్లాడినప్పుడు అతడు, పన్నెండు ఏండాదుల పిల్ల 'మార్టూరి సంజనా పద్మం' రాసిన 'రేగడి నీడల్లా' కతల సంపుటి పంపించి నాడు. ఆ పాపది కొంగునాడు. అంటే, పాత సేలం, పాత కొయంబత్తూరు, పెనువంటెం జిల్లాలే కొంగు నాడు. ఈ కతల పుస్తకంలోని కతలు అరవై ఏండ్ల కిందటి అనంతపురం పాత ఊరి వాడుకభాషను గుర్తుకు తెస్తాయి. అంటే; రాయలసీమ జనపదాలలో ఇప్పటికీ వ్యవహరించబడుతున్న భాషాపదాలను ఉపయోగించడం వల్ల పజ్జెనిమిదవ శతాబ్దపు వాడుక భాషను కొంతమేరకు అయినా సమీపించవచ్చు అని అవగాహనకు వచ్చినాను. నవలలో పద్మసానిది తంజావూరు నుండి తరలి వచ్చిన పాత్ర కాబట్టి, ఆ పాత్రకు దక్షిణ ఆర్కాటు వాడుక భాషను కొంతమేరకు అయినా వాడటం ఔచిత్యం అనిపించింది. సంస్కృతంతో కూడిన గ్రాంధిక భాషను నిరసించే క్రమంలో మన ఆధునికులు, తెలుగు గ్రాంధికభాషను కూడా నిరసించే ప్రమాదంలో పడినారు. నిజానికి, సంస్కృత రహితమైన తెలుగు గ్రాంధికభాషే, రాయలసీమ వాడుక భాష కూడా! ప్రాచీన తెలుగుభాషను అవగాహన చేసుకోవాలంటే, ఇప్పటి రాయలసీమ వాడుక భాషను మనం నేర్చుకోవలసి వుంటుంది అని తెలుగు ఆధునిక భాషోద్యమకారుడయిన గిడుగు రామ్మూర్తి పంతులుగారు నుడివిన మాటను ఈ సందర్భంలో ఏ ప్రాంతపు తెలుగువాడూ మరచిపోకూడదు.

**సమాజంలో రెండు రకాల మనుషులున్నారు. ఒకరు, భాష ద్వారా ఆధిపత్యం చెలాయించాలని అనుకుంటారు. మరొకరు, ప్రజల భాషనే మాట్లాడి, ప్రజలతో కలసిపోవాలని అనుకుంటారు. నేను పల్లెల్లో పనిచేసినాను. పల్లెటూరి ప్రజలతో కలిసి తిన్నాను, తిరిగినాను. వారి భాషే మాట్లాడినాను. నా చదువును, ఉద్యోగాన్ని, పట్టణ భాషను పక్కకు నెట్టి, వారితో పంచుకునే ప్రయత్నం చేసినాను. ఈ క్రమంలో వారి గొంతే నా గొంతుగా మారింది. నా కథకుడి గొంతులో ప్రజల సామూహికతను అనుభవించగలిగినాను.**

చారిత్రక వ్యక్తులను ముందు పెట్టుకుని, పాత్ర చిత్రీకరణ చేయడంకంటే, చారిత్రక సంఘటనల నుండి, పాత్రలను కొత్తగా సృష్టించడం బుద్ధికి శ్రమ కలిగించే విషయమే. కానీ, అటువంటి చారిత్రక పాత్రలను సృష్టించడంలో మేధోశ్రమతో పాటు ఏదో కొత్తగా కనుక్కున్నప్పటి 'యురేకా!' స్పందన, ఏదో కొత్తగా సృష్టిస్తున్నప్పటి బాధానందం కూడా లేకపోలేదు.

ఈ నవలా రచన వెనుక అనేక చరిత్రకారుల గ్రంథాల అధ్యయనముంది. ఆ చరిత్ర రచయిత లందరికీ పేరుపేరునా ధన్యవాదాలు! ❁

## తానా బహుమతి నవల

# కొండపాలం ఆవిష్కరణ




**ఇరవై రెండు సంవత్సరాల క్రితం 1997లో తానా నవలల పోటీ ప్రారంభించింది. మధ్యలో కొంత విరామంతో తిరిగి 2017 నుండి ఈ పోటీ కొనసాగిస్తోంది. తానా నవలల్ని తెలుగు పాఠకలోకం విశేషంగా ఆదరిస్తోంది. 2019లో వాషింగ్టన్ డి.సి. తానా సభల సందర్భంగా నిర్వహించిన నవలల పోటీలో మొదటిసారిగా రెండు లక్షల రూపాయల పూర్తి బహుమతి కొండపాలం నవలకు లభించింది. రచయిత సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి.**






2019 డిసెంబర్ 25. క్రిస్మస్ పండగరోజు. హైదరాబాద్ రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాలు సాహిత్య అభిమానులు, రచయితలతో కిటకిటలాడిపోయింది. ప్రముఖ కవి, రచయిత, చిత్రకారుడు శీలా వీర్రాజు తానా ప్రచురించిన కొండపాలం నవలను ఆవిష్కరించారు. ఈ సభకు అదనపు ఆకర్షణగా 2017 తానా నవలల పోటీలో బహుమతి పొందిన శప్తభూమి నవలకు సాహిత్య అకాడెమి పురస్కారం ప్రకటించిన సందర్భంగా రచయిత బండి నారాయణ స్వామికి అభినందన సత్కారం జరిగింది. సభకు స్వాగతం పలికిన వాసిరెడ్డి నవీన్ తానా సాహిత్యరంగానికి చేస్తున్న సేవల గురించి ప్రస్తావించి, సాహిత్య కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లటంలో తానా పూర్వ అధ్యక్షులు జంపాల చౌదరి కృషిని వివరించారు. తానా ప్రస్తుత అధ్యక్షులు జయశేఖర్ తాళ్లూరి ఈ కృషిని ముందుకు తీసుకువెళ్లటంలో ప్రముఖపాత్ర వహిస్తున్నారని అన్నారు. ప్రముఖ రచయిత్రి మృణాళిని సభకు అధ్యక్షత వహిస్తూ ఈ నవల ప్రత్యేకతను వివరించారు. తానా నిర్వహించే నవలల పోటీతో తెలుగు నవలా సాహిత్యానికి పునర్ వైభవం వస్తుందన్న ఆశాభావం వెలిబుచ్చారు. ఈ నవలల పోటీకి న్యాయనిర్ణేతగా వ్యవహరించిన ప్రముఖ విమర్శకురాలు, సాహిత్య అకాడెమి పురస్కారగ్రహీత కాత్యాయనీ విద్మహే నవలను ప్రేక్షకులకు పరిచయం చేశారు. నవల చదువుతున్నంతసేపు పాఠకులకు నల్లమల కొండల్లో గొర్రెలు, గొల్లలతో పాటే తిరుగుతున్న అనుభూతి కలుగుతుందన్నారు.

రెండు లక్షల రూపాయల బహుమతిని, జ్ఞాపికను ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రజ్యోతి సంపాదకులు కె. శ్రీనివాస్ రచయితకు అందజేశారు. రచయిత సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, ఈ బహుమతి రావటం పట్ల ఆనందాన్ని ప్రకటిస్తూ, 'కొండపాలం చేసిన గొర్ల కాపర్లు ఈ నవలను చదివి భుజం తట్టినపుడు ఆ ఆనందం మరింత ఇనుమడిస్తుంద'ని అంటూ, తానాకు కృతజ్ఞతలు తెలియజేశారు.

చివరిగా శప్తభూమి రచయిత బండి నారాయణస్వామికి రచయితల పక్షాన ప్రముఖ కవి దేవిప్రియ అభినందన తెలియజేస్తూ, జ్ఞాపికను అందజేశారు. తన నవలకు సాహిత్య అకాడెమి పురస్కారం ప్రకటించడం పట్ల స్వామి కృతజ్ఞతలు తెలిపారు.












## From the East Coast

Daily non-stop service from New York (JFK) to Delhi, with continuing service to Mumbai

Daily non-stop service from Newark to Mumbai, with continuing service to Delhi

Three weekly non-stop flights from Washington, D.C. to Delhi

## From the Midwest

Daily non-stop service from Chicago to Delhi, with continuing service to Hyderabad

## From the West Coast

Nine weekly flights from San Francisco to Delhi, with continuing service to Bengaluru six times a week

## Seamless Connections from our Delhi Hub

Passengers continuing to Ahmedabad, Amritsar, Bengaluru, Chennai, Hyderabad, Kolkata and Kochi via *select* Air India flights can clear customs and immigration upon arrival at their final destination.

We also have service from Delhi and Mumbai to over 50 other cities across India and South Asia. For details, fares, and reservations, contact your travel agent, or call 800-223-7776.

एअर इंडिया
AIR INDIA

A STAR ALLIANCE MEMBER

www.airindia.in

UNDAVALLI
CONSTRUCTIONS

# PAY 10% NOW

# 0% INTEREST TILL POSSESSION

668 LUXURY APARTMENTS

~~2 Bhk~~, 3 Bhk, 4 Bhk & 4 Bhk Duplex from
1200 SFT – 4160 SFT LUXURY FLATS

APRERA APPROVED



JUST A FEW MINUTES DRIVE FROM VIJAYAWADA AND AP SECRETARIAT

Club House / Swimming Pool / Kids Pool / Multi-Purpose Function Hall / Mini Theatre
Amphitheatre / Cafeteria / Well Equipped Gymnasium / Aerobics / Meditation Hall / Jogging Track
Yoga Room / Health Spa / Children's Play Area / Outdoor Cricket Court / Basket Ball Court
Badminton Court / Shuttle Court / Elder Parks / Squash Court / Table Tennis / World Class Sports









Design By CREATIVE ETHICS.COM +919032932953(INDIA)

SRIVALLI
PRAVAS
*Your Heaven on Earth*

# LETS YOUR DREAMS COME TRUE

on VJA - GNT National Highway at KAZA TOLL PLAZA

Bank Loans Available

+1 314 256 9132 (USA) 88 99 11 8888 (INDIA) sales@ucpl.io www.ucpl.io